316039

Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. MONDAY, 10-4-1944 No 8

యూరప్ పైదండయాత్ర

ప్రారంభించినమాసంలో 150,000 అమెరికన్ సైనికులగోల్పోవచ్చు

తేదీనిర్ణయం ఇతరరంగాల్లోని పరిస్థితులపై ఆధారపడివుంటుందని అమెరికన్ సైనికవ్యవహార కమిటీ అధ్యక్షులు మేగారి ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిలు 8:

యూరప్ దండయాత్ర ప్రారంభంఐన మొదటినెల్లో 150,000 మంది అమెరికన్ సైనికులు పోవచ్చునని అమెరికా సైనిక సేవాశాఖవారు తయారుచేసిన లెక్కలు తెల్పుతున్నాయని సైనిక వ్యవహారాల కమిటి అధ్యక్షులు ఆంధ్రా జె మెగారు నేడిచట్టప్రకటించారు ఈలెక్కల్లో చనిపోయేవారూ, గాయపడేవారూ, కైదీలుగా పట్టుపడేవారూ, అంతా చేరి వున్నారని కూడా తెలియచేస్తున్నదని వారు చెప్పారు.

యూరప్ దండయాత్ర యెప్పుడు ప్రారంభం అవుతుందో ఖచ్చితంగా, తేదీని ప్రకటింప నిరాకరించుతూ, ఇటలీ, రష్యారంగములలోని పరిస్థితుల ననుసరించి వుంటుం దన్నారు.

"రూజ్‌వెల్ట్ నే ఎన్నుకోండి"

అన్యథా శరణం నాస్తి

అమెరికన్ కార్మికనాయకుని హెచ్చరిక

న్యూయార్క్, ఏప్రిల్ 8:

"రూజ్‌వెల్టునే ఎన్నుకోండి" అనే ఉద్యమాన్ని ప్రారంభించాలని అమెరికన్ కార్మికపక్షం న్యూయార్క్ రాష్ట్రకమిటీలో నిడ్నీ హిల్‌మన్‌గారు ప్రకటించారు. పారిశ్రామికుల సంఘాల కాంగ్రెస్ రాజకీయచర్యల కమిటీకి వీరు అధ్యక్షులు.

"నిశ్చితంగా మనం నాయకత్వాన్ని పప్పుచెప్పగల మనిషి మన ప్రజాజీవనంలో మరొకరు లేరు. రిపబ్లికన్ పార్టీనాయకత్వాన్ని ప్రతిఘాతశక్తులనుండి గుంజివేయవచ్చు అనేభ్రమ ఏమైనా వుంటే, విస్‌కాన్సిన్ ఎన్నికల్లో పబ్లిక్‌గారి వోటమి తొలగించింది." అని హెచ్చరించారు.

టర్కీ-జర్మనీ వర్తకపు ఒడంబడిక

అంకారా, ఏప్రిల్ 8:

టర్కీప్రభుత్వం జర్మను కెమికలుపారిశ్రామికసంస్థలతో గావించుకొనిన ఒడంబడికను, టర్కీశాసనసభవారు నేడుఆమోదించారు. దీనిప్రకారం, జర్మనీ టర్కీకి 'విటెల్రైస్' అనే రాసాయనిక పదార్థాన్ని సప్లయిచేస్తుంది. దానికి బదులుగా టర్కీ జర్మనీకి షుమారు 50 లక్షల పౌన్లన్నలమంచు సప్లయి చేస్తుంది.

టర్కీ జర్మనీకి కిపుడు ప్రతినెలా సప్లయిచేస్తున్న "క్రోమ్" పరిమాణం, గతసంవత్సరం నెలసరిసగటు ఎనుమతులకంటె మూడురెట్లు హెచ్చింది.

కామన్‌వెల్తు పార్టీ

ధనసహాయానికి విజ్ఞప్తి

లండను, ఏప్రిల్ 8:

"పార్టీసభ్యులు పదివేలమంది తలపడి స్తోమతు ఇవ్వకపోతే వచ్చే ఏప్రిలులోగు కూటాలు కట్టివెయ్యాల్సిందే" అంటూ నేటి కామనువెల్తుపార్టీసమావేశంలో సర్ రిచర్డు ఆక్లండ్‌గారు ఆర్థికసహాయం కోసరం విజ్ఞప్తి చేసినారు.

మున్ముందు రాబోవు ఉపఎన్నికలలో పార్టీతరఫున అభ్యర్థులను నిలబెట్టి పోటీ చేయడానికి సమావేశం తీర్మానించింది

వైస్రాయికార్యవర్గానికి నడుములులేవు

అందలిసభ్యులు మ్యూజియంలో వుండవలసినవారు

నిష్పక్షమహాసభలో పండిత హృదయనాథ్ కుంజ్రూగారి ప్రకటన



లక్నో, ఏప్రిల్ 8:

వైస్రాయి కార్యవర్గసభ్యులను నడుములేనివారనీ, పురావస్తు ప్రదర్శనశాలలో వుండతగినవారనీ పండిస్తూ, నేడు పండిత హృదయనాథ కుంజ్రూగారు నిష్పక్షనాయకుల సమావేశంలో కేంద్రకార్యవర్గ పునర్నిర్మాణ తీర్మానాన్ని ప్రతిపాదించిరి.

సభ నేటితో ముగిసింది. అంతర్యవస్థానంలో అధ్యక్షులు సర్ సచ్చిదానంద సిన్హాగారి ట్లనిరి: "చర్చిల్ గడ్డకట్టిన కన్సర్వేటివ్. సభా తీర్మానాలు బ్రిటిష్‌ప్రధాని చిత్తవృత్తిలో ఈమధ్యమాత్రం మార్పు తేనేరవు. 1932 లోనే భారతదేశపు పురోగమనాన్ని, అభివృద్ధిని చర్చిల్ సంపూర్ణంగా నిరోధించెను.

"బ్రిటిష్‌ప్రధాని ఇటీవల కన్సర్వేటివ్ తత్వం వీడి లిబ్బరల్ రాజకీయవేత్తగా పరిణామం పొందినాడా? అని నేను నన్ను ప్రశ్నించుకుంటూవుంటాను. చర్చిల్ తత్వంలో మార్పువచ్చిందని మన దేశీయులు కొందరు నాతో అన్నారు. ఆ మాటే గనక నిజమైతే, ఎమెరీ ఇండియామంత్రిగా వుంటూ వుండడం, లిన్‌లిత్గో ప్రభువు (ఆయన ఉద్యోగకాలంలోని కడపటి) రెండు సంవత్సరాలు వైస్రాయిగా ఇక్కడ వుండగల్గడం సంభావ్యం అయ్యేనా?"

కార్యవర్గ పునర్నిర్మాణ తీర్మానంపై పండిత కుంజ్రూగారిట్లు ప్రసంగించిరి:

"దేశంలో ప్రజాసైన్యం నిర్మాణం కావలెను. సంరక్షణశక్తి లేని స్వాతంత్ర్యం కేవలం నేతిబీరకాయ"

"మంత్రిమండలివంటి కౌన్సిల్ కేంద్రంలో ఏర్పాటుకావలెను. కౌన్సిల్ పెద్ద ప్రధానమంత్రిగా వుంటాడు. యుద్ధానంతరం జరిగే సమావేశాలన్నింటిలో ఇండియా పాల్గొనవలెను. అందుకై దానికి సంపూర్ణ స్వాతంత్ర్యం అవశ్యం. శాంతి సమావేశంలో భారతీయేతరులు భారత దేశంపట్ల ప్రాతినిధ్యం వహిస్తే ఇండియాకు విపరీతమైన హాని చేకూరగలదు.

"గవర్నమెంటు కావలసినంతబుద్ధిమంతుల ప్రభుత్వానికి ప్రజలకు మధ్యఏర్పడిన గండిమూలాన దేశంలో లభ్యంకావడంలేదని తెలుస్తున్నది. వస్తువులధరలు విపరీతంగా పెరిగిపోతున్నవి. గవర్నమెంటు ఆర్థిక నీతివల్ల ఈవిధంగా జరుగుతున్నదని ఆర్థికవేత్తలంటే, కానేకాదని ఆర్థికసభ్యుడు వాదిస్తాడు.

"బెంగాల్ పరిస్థితిని తిలకించండి. జాతీయప్రభుత్వమే గనుక కేంద్రంలో వుండివుంటే పరిస్థితి విషమించివుండదు. ఆహారం అందరికీ అందుబాటులోకి వచ్చేటట్లు పరిపాలక సంబంధ చర్యలకు ప్రభుత్వం పూనుకుంటే సరిపోయేది.

నీలాపనిందల ఖండన

"గాంధీజీని జపానుపక్షపాతిగా సూచిస్తూ ఇండియాలో అమెరికాలో ప్రభుత్వం ప్రచారం సాగించింది. దరిమిలాన కామన్సుసభలో తా మెన్నడూ గాంధీజీపై అట్టి నిందారోపణ చేయలేదని ఎమెరీ ప్రకటించెను. ఇదివరలో ఆయనపై ఏ విధమైన ప్రచారం చేసినప్పటికీ, ఇప్పటికైనా ప్రభుత్వం ఆ నిందను వేయలేదని అనడం గుడ్డిలో మెల్ల.

"గాంధీజీని ఇప్పుడు విడిచిపెడితే, నిష్పక్షపాతంగా ఆయన పరిస్థితిని సమాలోచన చేస్తాడు. ఇతఃపూర్వం ఇటువంటి పరిస్థితులలో చేసినట్లుగానే ఆయన ఈ పర్యాయంకూడా ప్రవర్తించగలడు.

"ఇప్పటి వైస్రాయి కార్యవర్గసభ్యులను పదిమంది భారతీయులలోనూ ప్రజలకు విశ్వాసం లేదు. వీరివల్ల దేశపురోభివృద్ధికి ఆటంకం కలుగుతున్నది. నిరంకుశ పరిపాలకవర్గములలోనైతం వీరు నవ్వుల పాలవుతున్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందినవారు కావలెనని మా కోరిక.

ఇంఫాల్ వద్ద బలవదాక్రమణదశ

మిత్రసేనల 'జాగు' యుక్తివల్ల జపాన్ కాలపట్టిక తారుమారైంది

కనీసం 6000 మంది శత్రుసైనికులు నాశనమైవుండాలి

న్యూఢిల్లీ, ఏప్రిలు 8:—"ప్రధానమైన పోరాటములు జరిగినట్టుండ్రుయానాలేమీ రాకపోయినా కొహిమావద్ద పరిస్థితులు ప్రమాదంచిన వని చెప్పవచ్చును. అరఖాన్ రంగంలోకంటే ఈ మధ్యరంగంలోనే శత్రుసేనలు హెచ్చుగావున్నట్లు కన్పిస్తుంది. అరఖాన్‌రంగంలోనే దాదాపు 15000 మంది శత్రుసైనికులున్నట్లు అంచనావేయబడింది."

అని అసోసియేటెడ్‌ప్రెస్ ప్రత్యేక విలేఖరి ఆగ్నేయాసియా సైనిక కేంద్రం నుంచి వ్రాస్తున్నాడు.

"అస్సాం - బర్మా రంగంలో దాదాపు 6000 మంది శత్రుసైనికులు నష్టమైనట్టు ప్రకటితమైంది. కనీసం 6000 మంది అయినా హతులైవుంటారు. మామూలుగా చచ్చినవారికి రెట్టింపు వుంటారు. అయితే జపాన్ సైనికుల విషయంలో మాత్రం అలాగాదు. గాయపడినవారి సంఖ్య కొంచెం తక్కువగానే వుండవచ్చు. వీటివల్లనే ఇంఫాల్ రంగంలో శత్రు బలాధిక్యత గోచరమౌతోంది.

"ఇంఫాలు గొప్ప పారిశ్రామికము. ఇంఫాలు కొహిమా రహదారి శత్రుచర్యల వల్ల గండి పడడంచేత ఈ పట్నం ఇంచుమించుగ బలవదాక్రమణదశలో ఉంది. అయితే నేం? మిత్రసేనలు భీకరమైన శత్రుదాడుల నన్నింటినీ తిరుగగొట్టుచున్నాయి. ఉత్తరరంగంలో ఉన్నతస్థావరాలపై నున్న మిత్రసేనల కాపలా ప్రదేశములందలి సేనలు ఇంఫాలు సమీప ప్రదేశములపై కొంతకాలముగ జపాన్‌వారు ఏర్పరచుకొని యున్న పరిశీలనాకేంద్రములనుండి శత్రుసేనలను తరుముకున్నారు. దోవ పొడుగునా మిత్రసేన లవలంబించిన "జాగుచేయు" యుక్తులకల్లనూ, 17 వ డివిజను అద్భుత ప్రతిఘటన వల్లనూ శత్రువు కాలపట్టిక తారుమారైంది. ప్రధాన పట్నములపై బాడి జరుపుట, రహదారుల ఆక్రమణకు ప్రయత్నించుట కాక, ఇప్పుడు జపాన్ ప్రయత్నం కేవలం రోత పుట్టించునదిగనే యున్నది. అంతకు మించి ప్రయోజనం ఏమిన్నీ లేదు."

అమెరికను పత్రిక వ్యాఖ్య

న్యూయార్క్, ఏప్రిల్ 8:

"ఇండియాలోకి చొచ్చుకురావడమే జపాన్ సాగించుతూవున్న ప్రస్తుతదండయాత్రాలక్ష్యం అని తెలుసుకోవడం అంత సుఖకరంగా లేదు" అంటూ హెరాల్డు ట్రిబ్యూనుపత్రిక నేటి సంపాదకీయ వ్యాసంలో వ్రాసింది.

"కాని, 20,000 వేల మంది సైనికులకు పోవడానికి మార్గాలే, తీర్చిట్టులను ఇచ్చి, కేవలం తాత్కాలిక ఫలితాలకుగాను, మరదుర్భేద్యాలోకి పంపుతే నేటిస్థితికి సుఖాంతంగా వుండగలదు.

అంతిమవిజయానికి ఎంతో పోరాడాలి

సర్వసేనాని ఆకిలెక్ హెచ్చరిక

కొచ్చిన్, ఏప్రిల్ 7:

ఎర్నాకులంలో రిఫ్రూటింగ్ రాలీ సందర్భంలో ప్రసంగించుతూ భారత సర్వసేనాని సర్ క్లాడ్ ఆకిన్‌లెక్‌గారు "అంతిమవిజయాన్ని పొందటానికి మందు ఎంతో పోరాటంచేయాలి. ఎక్కడ్నుంచి వచ్చారో అక్కడికి జపాన్‌వారిని తరిమివేసేవరకూ ఇండియాపుగాని ప్రపంచంలోని, ఏఇతర ప్రాంతాలకుగాని శాంతి లేదు" అన్నారు.

ద. ఆఫ్రికా భారతీయ నాయకునిపై చర్య

రాజకీయాలలోపాల్గొనరాదని కంట్రోలు అధికారి హెచ్చరిక

జోహానెస్‌బర్గు, ఏప్రిల్ 8:

ట్రాన్సువాల్ నందలి భారతజాతీయ నాయకులలో నొకరగు డాక్టరు యూసుఫ్ దాదూగారు, ఏ విధమగు రాజకీయ సభలలోగాని రాజకీయసంస్థ చర్యలలోగాని పాల్గొనరా దనియు, అందు కంగీకరించినచో పక్షం, ఈ నెల 11 వ తేదీ నుండియు ఆతనిని నిర్బంధావాసము (ఇంటర్నమెంటు)వందుంచెదమనియు హెచ్చరించుచు, కంట్రోలు ఆఫీసరుగారు నేడు ఉత్తరువుల జారీచేసిరి.

'బ్రిటిష్ నియంత చర్చిల్'

స్వతంత్ర కార్మికపక్ష సభలో ప్రసంగాలు

లీడ్స్, ఏప్రిల్ 8:

'బ్రిటిషు నియంత చర్చిల్' అని స్వతంత్ర కార్మికపక్ష సభలో నేడు ప్రారంభోపన్యాసంలో బాబ్ ఎడ్వర్డ్స్ బ్రిటిష్ ప్రధాన మంత్రిని నిందించెను.

బ్రిటనులో సోషలిజం రావలెను. దేశములోని ఉత్పత్తి, విభజన, మారకం సర్వము ప్రజాయత్తం కావలెను - అని ఒక తీర్మానం సభలో వచ్చింది. చర్చ సాగుతున్నది. సభ వారాంతం వరకు జరుగుతుంది.

కాంగ్రెసుజెండాలను అమ్ముడం నేరంకాదు

కరాచిజడ్జి అయిదుగురిశిక్షలను రద్దుచేశాడు

కరాచి, ఏప్రిలు 8:

కాంగ్రెసు జెండాలను అమ్ముడం నేరం కాజాలదనిన్నీ, ఆ చర్యలవల్ల ప్రభుత్వం పట్ల ద్వేషం కలుగజేసినట్లు అనుటలేదనిన్నీ నిర్ణయమొసగుచూ హైదరాబాదు (సింధు) జిల్లాజడ్జి క్రిందికోర్టువారు అయిదుగురు వ్యక్తులకు విధించిన శిక్షలను రద్దు చేసి వారిని వదిలివేసెను.

గత జనవరి 26 వ తేదీ స్వాతంత్ర్యదినోత్సవములు జరుపరాదని ప్రభుత్వం నిషేధించి యుండినను, ముద్దాయిలు బజారువీధిలో కాంగ్రెసు పతాకాలు అమ్మినారని వారిపై నేర మారోపింపబడెను.

ముద్దాయిలు రాజకీయ ఉద్దేశ్యముతో అక్రమకార్యముగ చేసినట్లు మేజిస్ట్రేటు భావించి వారికి శిక్షవిధించెను.

అంగళ్ల వారివద్దకు వెళ్లి కాంగ్రెసు జెండాలను అమ్ముటకు యత్నించుట నేరం కానేరదని జిల్లాజడ్జి నిర్ణయించి క్రిందికోర్టు ఉత్తరవును రద్దుచేసెను.

(అ. ప్రె.)

ఒడెస్సా ముట్టడి ప్రారంభం

నాజీ సేనలకు విషమ పరిస్థితులు

మాస్కో, ఏప్రిలు 8:

ఒడెస్సాకు వుత్తరంగా ఏడుమైళ్ల దూరంలోకి రష్యన్ సేనలు చేరినవని నేటి రాత్రి సోవియట్ ప్రకటన తెల్పుతూవుంది. రొమేనియా రంగంలో శత్రు ప్రతిఘటన పూర్తిగా పోయింది. 17000 జర్మన్‌లు హతులైనారని కూడా ఈప్రకటనే తెల్పుతూవుంది.

ఈ రంగంలోని పోరాటంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

"ఒడెస్సాపై పటి దండయాత్రకు అంతా తయారుగా వుంది. ఒడెస్సాకు పశ్చిమోత్తరంగా రొమేనియా సరిహద్దు జడెస్సా సంరక్షక దళాలలో హెచ్చుభాగం సోవియట్ వ్యూహంలో చిక్కుకపోయింది. నల్లసముద్రం చేపు ప్రచండదాడికి రష్యా అన్ని సన్నాహాలు చేసుకొని సిద్ధంగా వుంది. పక్షంరోజుల్లో బురదనుంచుల మీదుగా సోవియట్ సేనలు 100 మైళ్లు అద్భుతంగా పురోగమించి తరువాతి, రుమేనియాతో జర్మన్ సేనల సంపర్కం అసాధ్యమైంది. సోవియట్ సేనలు ఇంచుమించు ఒస్సాడెను చుట్టుముట్టినవి. ఎటుచూచినా 10 మైళ్లలో రష్యనులున్నారు.

జర్మన్‌లు ఉపసంహార కార్యక్రమంలో నిమగ్నమై వున్నా అడుగడుగునా తీవ్రపోరాటాన్ని సాగించుతూవున్నారు. పట్నానికి పశ్చిమంగా నల్లసముద్రాన్ని చేరడానికి జర్మనులు వెనక్కుపోతున్నారు. తూర్పున అప్పుడే రష్యనులు ఒడెస్సా అంచుల చేరినారు.

ఒడెస్సాపై ఏనియమమైనా ప్రచండదాడి ప్రారంభం కావచ్చు. పట్నంపొలిమేరల్లో జర్మన్‌లు డుర్చేద్యమగు రక్షణ శ్రేణులను నిర్మించుకున్నారట సముద్రం మీదుగా తప్పించుకపోడానికి వీలులేకుండా రష్యనులు వైమానికబలాన్ని సమకూరుస్తూవున్నారు.

శత్రుసేనలకు తిండిసమస్య

మిత్రవిమానదళాల విధ్వంసకచర్య ఫలితం

ఆక్రమితసయాంపై అతిసాహసదాడి

కలకత్తా, ఏప్రిల్ 8: "త్వరలోనే జపాన్ సైనికులకు తిండి దొరకని దీనస్థితి సంప్రాప్తం కాగలదు. అటుమాంసం కాని, ఇటు బియ్యంగాని లభించని రోజులను వీరు గడపవలసిన సమయం ఆసన్నమౌతోంది" అంటూ బర్మారంగంలోని జపాన్ సేనలస్థితిని వర్ణిస్తోంది ఒక అసోసియేటెడ్ ప్రెస్‌వార్త.

తూర్పువైమానికదళాధిపతి మేజర్ జనరల్ డేవిడ్‌సన్‌గారి రాయల్‌విమానదళమునకు చెందిన బాంబరులు జపాను సప్లయి స్థావరాలమీద నిరంతరం బాంబులు కురిపించుటచేతనే శత్రుసేనల కిట్టిస్థితి దాపరించింది.

సుప్రాబుమను, ఇకమూడువారాలకు ఖాళీచేసి పోస్తారన్నట్టుంచే అక్కడి జపాన్ సేనలకు తిండిలేదు. కేవలం బియ్యం మీదనే అక్కడి జపాన్ సైనికులు బ్రతుకవలసివచ్చింది. ఇక ఈసైనికుల దుస్తులో మామూలు ప్రమాణంకు తగ్గివుంటం అలావుండగా, చాలామంది గడ్డలు చినిగిపోయి వికృతంగా వున్నాయి. రంగూను నుండి ఉత్తర రంగానికి రైళ్లమీదా, మోటారుల మీదా ఉత్తర రంగంలోని శత్రుసేనల కంపబడు ఆహారపదార్థాలు, రాయల్ విమానదళాల విధ్వంసకచర్యలవల్ల, వారికి అందటమే లేదు.

"ఇటీవల రంగూను, ప్రోముల మీద మిత్రవిమానాలు సాగించిన దాడుల ఫలితంగా బయల్దేరిన అగ్నిజ్వాలలు దాదాపు 120 మైళ్లు దూరం వరకూ కన్పించినాయి. బర్మాలోని పెద్దయంత్రకూడిస్థలి మాండలే. ఒకేచోట మూడు నాలుగు వందల వాగన్లు వుంచబడినాయి. రాయల్ విమానదళాలు వెళ్లి వీటిమీద బాంబులువేసి ఎందుకూ పనికిరాకుండా చేసి వచ్చాయి. మన విమానాలు ముఖ్యంగా పేబో, పేపాలోలాంటి శత్రువైమానిక కేంద్రాల మీదకే వెళుతున్నాయి. అగ్ర ఇర్వవాడి, చిన్ కొండల మధ్య రోడ్లమీది రాకపోకలు కూడా దుస్సాధ్యమైనాయి. మిత్రమండలి 'హరికేన్' విమానాలు గాలిం దుమ్మూవున్న విరామంలేనిదాడికల రాత్రనక పగలనక మన విమానాలు గస్తీచర్యలను సాగిస్తూనే వున్నాయి.

(2-వ పే॥ చూడుడు)

జనరల్ డీగాల్

డిగాల్‌కు జిరోసేనాని ఘర్షణ

జిరోసేనాని నవాలు?

అల్జియర్స్, ఏప్రిలు 8:

జిరోసేనాని ఫ్రెంచి దాస్యవిమోచన సంఘమునకు మిలిటరీ సలహాధికారిగాను, ఫ్రెంచిసేనలకు ఇన్‌స్పెక్టరు జనరలుగాను నియమించబడెను.

కాని జిరోసేనాని ఈ కొత్తపదవిని అంగీకరించు విషయమై ఇంకను తటపటాయించు చున్నాడు. తా నింతవరకు అధివసించియున్న, ఫ్రెంచి సర్వసేనాధిపత్యముకంటె నీ కొత్తపదవి తక్కువదనియు, అందుచే నీ పదవి నంగీకరించుట తన ప్రతిష్ఠకు భంగమనియు జిరోసేనాని అభిప్రాయము. తుదకాతడేమి నిశ్చయించుకొనునదియు సోమవారమువరకును తేలదు. అతని అనుమతి తెలిసినపిమ్మటగాని ఉత్తరువు ప్రకటింపబడదు.

జిరోసేనాని, తన సర్వసేనాధిపత్య పదవికి రాజీనామా నొసగెననియు, కాని డిగాల్ సేనాని ఆరాజీనామా నింకను అంగీకరింప లేదనియు అల్జియర్సు రేడియో ప్రకటించెను. కాని ఈవార్త అధికారిత్వ గ్రువపరుపబడలేదు.

బ్రిటిషుమంత్రివర్గమున మార్పులు జరగవు

ఈడెన్‌గారే విదేశాంగమంత్రి



లండను, ఏప్రిలు 8:

బ్రిటిషుమంత్రివర్గంలో ఇంతలో మార్పులు చేసేవుద్దేశం, చర్చిలుప్రధానికి లేదని రాయిటరు విలేఖరి కిపుడధికారికత్వా తెలిసినది. ఆంథోనీ ఈడెన్‌గారే విదేశాంగమంత్రిగా వుంటారు. తరువాతి విషయ మెటులున్నను, ప్రస్తుతంమాత్ర మీపదవిలో మార్పుండదు.

ఈడెనుగారిని, విదేశాంగమంత్రిపదవి నుండి మార్పుటకు చర్చిలు మొదట ఉద్దేశించెననువిషయం అందరకూ తెలిసినదే. కాని చర్చిలు ఈ విషయాన్ని పునరాలోచనచేసి, మంత్రివర్గ పునర్నిర్మాణప్రయత్నాన్ని ప్రస్తుతం నిలిపియుంచుటకు నిశ్చయించుకున్నాడు.

అమెరికాదేశాంగశాఖ సహాయకార్యదర్శి స్టెటినియస్‌గారు బ్రిటిషుప్రభుత్వంలో సంప్రదింపులకోసం కొలదిరోజులలోనే రానున్నాడు అధినివేశప్రధానుల సమావేశంకూడా కొలదిరోజులలోనే లండనునగరంలో జరుగనున్నది. ఇట్టిముఖ్యమగు సమావేశములలో- బ్రిటనుతరపున ఈడెనువంటి అనభవజ్ఞుడు పాల్గొనుట అవసర మనుభావమే చర్చిలుమంత్రివర్గ పునర్నిర్మాణాన్ని వాయిదావేసుకొనుటకు కారణమని తెలియుచున్నది.

పోలండుకు స్వాతంత్ర్యవాగ్దానం

మార్షల్ స్టాలిన్ గావింపదలచిన ప్రకటన

లండన్, ఏప్రిల్ 8.

సోవియటుసేనలు పోలండు రంగమున "కర్జనులైన్" ను చేరినతోడనే, మార్షల్ స్టాలిన్ పోలిషుప్రజల కొక ప్రకటన గావించునని సండే టైమ్సు విలేఖరి వ్రాసెను.

పోలెండును పారతంత్ర్యము నుండి విముక్తిపొందించి, పోలండులో సంపూర్ణ స్వతంత్రముగ జాతీయ ప్రభుత్వమును నెలకొల్పెదనని మార్షలు స్టాలిను ఆ ప్రకటనలో పెల్లడించునని తెలియుచున్నది. ఈ ప్రకటనవలన లండనునందలి పోలిషుప్రభుత్వమునకును సోవియటు ప్రభుత్వమునకును ప్రస్తుత మున్న భేదాభిప్రాయము బుతొలగి పోవునని ఆశించుచున్నారు.

ఒరిస్సా పత్రికా రచయితుల తీర్మానాలు

కటకం, ఏప్రిలు 6:

శ్రీ ఎ. డి. మణి (హిందూ వాద) గారి అధ్యక్షతను జరిగిన ప్రథమ ఒరిస్సా పత్రికా రచయితల సభ ఆయందు ఒరిస్సా రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛ హక్కు సంఘాన్ని స్థాపించవలెనని ప్రభుత్వం వారిని పత్రికా సంపాదకులసభ అధ్యక్షులను కోరుచు తీర్మానించబడెను.

ఒరిస్సారాష్ట్రంలో ఆహారస్థితిని సూచించిన వార్తలు ప్రచారం కాకుండా నిరోధించబడుచున్నవనియు అది శ్రేయస్కరం కాదనియు పత్రికలు ప్రభుత్వానికి యిట్టి సందర్భంలో తోడ్పడుటేగాని నిరోధించవనియు వార్తానిరోధనబంధనలు సడలించాలనియు కోరుచు తీర్మానించిరి. కోరాపుటిలో "సమాజ్" అను పత్రికపై నిషేధం తొలగించాలని కోరిరి. (అ. ప్రె.)

అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

టెలిఫోన్ : 4241
Grams : "UNIGEN"
పోస్టుబాక్సు : 1207.

వేజీలు **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

1168

ఆయుర్వేదధూమణ, వీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు, సవినైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపిద్గర రైలుస్టేషను పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.



మేనేజింగు ఏజంట్లు;—శేషసాయి బ్రదర్సు లిమిటెడ్, తిరుచినాపల్లి.
సోల్ సెల్లింగు ఏజంట్లు: ఎలైడ్ ఇండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్సు లిమిటెడ్,

ముస్లింలీగ్ నోట్లో కరక్కాయ

1 వ పేజీ తరువాయి

"పార్టీలన్నీ ఏకమై వస్తే అధికారం అప్పగిస్తామని బ్రిటిష్ ప్రభుత్వం అంటుంది నిజమైనమాట ఏమి టంటే, అధికారం అప్పగించడం దాని కిష్టంలేదు.

గాంధీజీనిర్బంధం విషమం

"ఇంతకన్నా విషమ సమస్య గాంధీజీ నిర్బంధం. ఆయనవలె మరెవరును భారత దేశానికి ప్రాతినిధ్యం వహించలేరు.

"ఈ సమయంలోకూడా అధికారులు ప్రజలను దూరంగా వుంచాలని ప్రయత్నించడం ఘోరం.

"తామే సర్వాధికారులై ప్రవర్తించవలెననీ, దేశంలోని సమస్యలను పరిష్కరించగల సర్వజ్ఞులు తామేననీ అధికారుల గర్వం.

"మరి ఈమహాచండప్రచండప్రభుత్వం గత మూడు, నాలుగేండ్లుగా ఏంజేసింది?

"ప్రతిష్టంభనను ఏల పరిష్కారంచేయలేదు? ప్రజాభిప్రాయాన్ని పాటించక వుండిపోయింది. కొన్ని సంవత్సరాలక్రితం పట్టిన మార్గపుపట్టును ఎంతమాత్రం సడలని కూర్చున్నది"

ప్రజలు విశ్వసించని ప్రభుత్వం

నేటివలె మరెన్నడూ ప్రజల విశ్వాసాన్ని ప్రభుత్వం కోల్పోలేదని సర్ తేజబహదూర్ సప్రూగారు అంతర్యోపన్యాసంలో ప్రకటించిరి.

వేవెల్ ప్రభువును గురించి సప్రూగారిట్లనిరి:—

"లార్డు వేవెల్ ఇండియాకు రాగానే నేను సంతోషించాను. వేవెల్ సోల్జరు అయినంతమాత్రాన నా కేమీ అపోహ జనించదు. చాలా మంది సాధారణపౌరుల కంటే సోల్జర్లే మంచి తెలివైనవారుగా వుండడం కర్దు. వేవెల్‌కు కొంత సమయం ఇవ్వవలసిం దని దేశీయులను వేడుకున్నాను.

వేవెల్ స్నేహితులు మంచివారు కారు

"వేవెల్ స్నేహితులు మంచివారు కారు. అందుచేత ఎమెరితో వైస్రాయి గట్టిగా ఇలా అనవలసివుంటుంది: 'అయ్యా మీరు కల్పించుకోకండి. నే నిక్కడే వున్నాను గనుక మీ కంటే బాగా నాకే ఇక్కడిసంగతి సందర్భాలు తెలుసును! అలెన్ బీ ప్రభువు చరిత్ర కర్త ఇండియాలో భిన్నంగా ప్రవర్తిస్తే ఇక చెప్పేదేముంది? అది అతడి దురదృష్టం, ఇండియా దురదృష్టం కాబోలు!

గాంధీజీని విడిపించడం మంచిది

"మహాత్మాగాంధీకి దేశంలోగల పలుకుబడి అసమానమైనది. విచారణ లేకుండా ఆయనను జైలులో వుంచడం హింసతో సమానమే అవుతుంది. ఆయనను చెరవిడిపిస్తే, తప్పకుండా ఆయన దేశంలో సామరస్యాన్ని కుదుర్చడానికి విశ్వప్రయత్నం చేస్తాడు. న్యాయంగా జంకు కొంకు లేక పరిస్థితిని పరిశీలించగలవాడు మహాత్మా గాంధీ ఒక్కడే. ఇతరులు తన్ను సమీపించక దూరంగా వుండిపోయినప్పటికీ, కార్యార్థమై వారిదగ్గరకు తానై వెళ్లడానికి ఆయన సంకోచించడు."

కాంగ్రెసు నాయకులను విడిపించడం అత్యావసరమని అంతకుముందు పి. యన్. సప్రూగారు ప్రసంగించి వుండిరి.

ముస్లిం లీగ్ నోట్లో కరక్కాయ

నిన్నటినాయకుల అంతర్గతపట్ల ప్రభుత్వ వైఖరిని సర్ సప్రూగారి రిలాఖండించిరి: "దేశంలో మీ కేమిపలుకుబడి వున్నది అని ప్రభుత్వం మనలను ప్రశ్నిస్తున్నది. దాని కిదే నా సమాధానం. పలుకుబడి గలవారిని తీసుకపోయి మూసివేస్తిరి. మీకతవారిని లెక్కచేయకపోతిరి! ఇంకేంచెయ్యం మరి?

"ప్రభుత్వం కడకు ముస్లింలీగ్ నోట్లోగూడా కరకాయ కొట్టింది. కాంగ్రెసు వాగులను జైలుకు పంపినతర్వాత, ప్రభుత్వం న్యాయంగా ముస్లింలీగును పిలిచి ప్రభుత్వాధికారం అప్పగించవలసింది. కాని ఆపని జరగలేగు.

"మొత్తాన ఇండియాలో పరిస్థితి మారిపోయింది. 10 సంవత్సరముల ముందువలె ఈనాడు దేశం లేదు.

"ఇంగ్లండులో కొందరు ఇండియా పట్ల సానుభూతిగల్గినవారున్నారు కాని వారిమాట వెల్లబడి కాదు. గడ్డకట్టిన కన్సర్వేటివుల మాటే ఖాయం.

"అట్లాంటివాండ్లు ఇక్కడా మనకు కావలసినంతమంది వున్నారు. ఉభయులతోనూ మనకు పోట్లాట తప్పదు."

శాసనసభలకు తిరిగి ఎన్నికలు జరుపించవలసిందని ఒకతీర్మానాన్ని సభవారు కడపటి అమోదించిరి.

సభాతీర్మానాలను వైస్రాయికి పంపడానికి, అతర్వాత తదనుబంధమైన కర్మకాండను సర్వం జరిపించడానికి సర్ తేజ్ బహదూర్ సప్రూగారికి అధికార మివ్వడమైనది.

ఇటలీ పోరాటం

మిత్రసేనల కొత్తస్థావరం

లండన్, ఏప్రిల్ 8:

ఇటలీమిత్రకార్యాలయంనుండి రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు చెలరుచున్నాడు.

అంజియోసముద్రాగ్రమువద్ద పాడిన్లియోన్ వాయవ్యముగా మిత్రసేనలు మరొక బలమైన రక్షణస్థావరమును స్థాపించుకొని తమ స్థావరములమీ కొంత అభివృద్ధి పరుచుకొన్నారు. ఒక అమెరికను పహరాదళము శత్రుసేనతో పోరాడి యిటీవల యీ స్థలమును పట్టుకొగల్గెను. ఈ ప్రదేశమంతటా మిత్రసేనల ఫిరంగులు, టాంకులు శత్రుసంహారకార్యమును చురుకుగా సాగిస్తున్నవి. శత్రుశ్రేణికి కడిపార్శ్వమున మిత్రసేనల శతఘ్నులు విశేషనష్టం కలుగజేస్తున్నప్పటికీ నాజీలు తమభవనాలను పట్టుదలతో రక్షించుకొంటున్నారు.

జనరల్ వాన్ మాకెన్సన్ గారు పెద్దదాడి చేసే సూచన ఏమీ లేకున్నూ, జర్మనులు పహరాదాడులు మ్యాలం సాగిస్తూ దొంగచాటుగా చొచ్చుకొనిపోయే పద్ధతి అవలంబిస్తూనే యున్నారు. సమీపభాగములమీరుగా జర్మను శతఘ్నులు అగ్నిగోళములను గుప్పించుచున్నవి—

శత్రువిమానాలు అపుడపుడు కొద్ది సంఖ్యమాత్రమే కన్పిస్తూఉన్నాయి. మిత్రవిమానాలు శతఘ్నులు పోరాట విమానాలు వాటికి తీవ్రనష్టాలు కలిగిస్తున్నాయి.

అంజియోసముద్రాగ్రమున జర్మనులు నిన్నకూడా కరపత్రాలను పడవేసిరి. కాసిలోలో వారికి కలిగిన జయమును గొప్పచేయుటకు వారు ప్రయత్నిస్తున్నారు.

బ్రిటిషుయుద్ధనావ ముట్టడి

మిత్రకార్యాలయ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

అంజియో ప్రాంతములో శత్రుస్థావరములమీద ఏప్రిలు 4 వ తేదీని ఒక బ్రిటిషు షిప్పాయరు ఫిరంగులు ప్రేల్చి ముట్టడి సాగించెను.

లెగారన్, ఎల్బాలమధ్య బ్రిటిషు అమెరికనువారలు ఒక శత్రుజలాంతర్గామిని, యింకొక నావను ఎదురించి జలాంతర్గామిని ముంచివేయగల్గెను. మరొక శత్రునావ పాడైనదనున తరువాత దానిని శత్రువులే ప్రేల్చివేసిరి. శత్రుశతఘ్నులు తీరమునుండి మనసేనలమీద సుండ్లను ప్రేల్చినవి కాని మనసేనలకు నష్టం కలుగలేదు.

విమానదాడులు

మిత్రవిమానాలు క్రెటా, మెస్త్రీ, బోలోనా, ఫెరారాయందలి రైల్వేయార్డులను సెనిగల్లియా అట్టెల్లియానో ఫిరాంతాలలో వంతెనలను, ఇతరస్థలములలో శత్రునావలు, రహదారులు నష్టము కేంద్రాలను తీవ్రముగా బాంబుచేసెను. ఈపనులకు వెళ్లిన వాటిలో 10 మిత్రవిమానాలు తప్పిపోయెను. 31 శత్రువిమానాలు నాశమైనవి. (రాయిటరు)

ద. ఆఫ్రికాలో భారతీయులకు సౌకర్యముల విచారణ

డర్బన్ పురపాలకసంఘవైఖరి

డర్బన్, ఏప్రిలు 8:

భారతీయుల కొసగవలసిన సౌకర్యములగురించి విచారణజరుపుటకు న్యాయమూర్తి బ్రూంగారి అధ్యక్షతను నియమింపబడిన విచారణసంఘమునందు స్థానిక సంఘముల కెట్టిప్రాతినిధ్యము నొసగకపోవుట డర్బన్ పురపాలకసంఘమునకు అసంతృప్తి కల్గించినది. విచారణసంఘమునందు పురపాలకసంఘములకు ప్రాతినిధ్యము నిచ్చితీరవలెననియు, లేకపోతే అసంఘము గావించు నిర్ణయములు సాధికారమైనవిగ పరిగణింపబడజాలవనియు ప్రభుత్వము హెచ్చరింపవలెనని డర్బన్ పురపాలకసంఘమువారిని గోరుచు, నదరు పురపాలకసంఘమువారు నేడొక తీర్మానమును గావించిరి.

షిమొగా మునిసిపలు ఎన్నికలు

కాంగ్రెసు విజయం

షిమొగా, ఏప్రిల్ 8:

షిమొగా పురపాలకసంఘమున గల 20 స్థానములలో కాంగ్రెసు 10 స్థానములను గెలిచెను. 15 స్థానాలకు ఎన్నికలు

ఇండియాలో పరిశ్రమలు

అమెరికా వ్యాపారుల శ్రద్ధ

లండన్, ఏప్రిలు 7:

ఇండియా పారిశ్రామికాభివృద్ధికై బొంబాయిప్రజలు సిద్ధం చేసిన ప్రణాళిక అమెరికాలో వ్యాపార ప్రముఖుల దృష్టిని ఆకర్షించింది.

బొంబాయిప్రణాళికను కొన్ని అమెరికను వార్తాసంస్థలు, వార్తాపత్రికలు పెద్దఎత్తున వేసినవి గాని, దాని వివరములను వాషింగటనులోని ఇండియా ప్రభుత్వశాఖ ప్రకటించలేదని 'వాల్ స్ట్రీట్ జర్నల్' వ్యాఖ్యానించింది. ఇండియా పరిశ్రమాభివృద్ధి అమెరికనువ్యాపారాభివృద్ధికి మరొక మార్గాన్ని కల్పిస్తుంది.

'బొంబాయి ప్రణాళికను జాతాకంపెనీ పెత్తందార్లు బలపరచిరని ఆపత్రిక తెలియజేసింది.

ప్రపంచ విమానయానం

బ్రిటన్-అమెరికా చర్చలు

లండన్, ఏప్రిల్ 8:—

ప్రపంచ విమానయాన సమావేశం ఈ సంవత్సరంలో జరుగవచ్చును. మిత్రరాజ్య ప్రతినిధులందరు అందులో పాల్గొంటారు.

దీనికి సంబంధించిన ఆంగ్ల-అమెరికా ప్రభుత్వప్రతినిధుల చర్చలు పూర్తియైనవి. ఇక సోవియట్ రష్యాతో సంప్రదింపులు జరగవలెను.

ఆంగ్ల-అమెరికా రాజ్యాలప్రతినిధుల మధ్య ఇప్పటివరకు జరిగిన అయిదురోజుల చర్చల పర్యవసానాన్ని లార్డు బీవర్ బ్రూక్ ఇట్లు వివరించెను: "ఏ దేశం విమానయానంలో ఆదేశంలోని ప్రభుత్వానికి సర్వాధికారం కలదు. ఈ ప్రాతిపదికను ఆధారంగా జేసికొని ప్రపంచయాన మార్గములను అన్వేషించితిమి. ఏ రీ ఎట్లున్నా సరే, జర్మనీ, జపానులకు ఇందులో తావుండరాదని అమెరికా ప్రతినిధి స్పష్టీకరించెను."

జపాన్, జర్మనీలలోకి, అమెరికా విమానయానం జరుగుతుందా అని అడిగిన ప్రశ్నకు అమెరికా ప్రతినిధి బెర్లె ఇట్లు సమాధానమిచ్చెను. "ఆపని జరగనలదు కాని అది జరిగే ముందుగా మరికొన్ని పనులు జరుగవలసి వుంటుంది.'

అమెరికా కోర్కెలను మన్నించి, చాలసౌకర్యములను బ్రిటన్ విమానయాన సందర్భంలో వదలుకొన్నదని లార్డు బీవర్ బ్రూక్ చెప్పెను.

బీవర్ బ్రూక్ చెప్పినన్ని సౌకర్యములను అమెరికాకు బ్రిటను సమకూర్చలేదని బెర్లె ప్రకటించెను.

మొత్తంమీద ప్రపంచ విమానయాన మార్గంపై ఉభయరాజ్య ప్రతినిధులు ఏకీభవించిరి.

జాతీయ ముస్లిముల సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిలు 8:

మాజీ సంయుక్తరాష్ట్రమంత్రి హామిజ్ మహమ్మద్ ఇబ్రహీమ్, మాజీ సింధు మంత్రి షేక్ అబ్దుల్ మజీద్ సింధి, అఖిలభారత మోమిన్ సమావేశాధ్యక్షుడు జహీర్ అహ్మద్, మహమ్మద్ అస్తాఖాన్ యం. యల్. ఏ అఖిలభారత జమయత్ ఉల్ ఉలేమాఅధ్యక్షుడు మౌలానా అబ్దుల్ సయ్యద్, ఆజాద్ ముస్లింబోర్డు కార్యదర్శి జాకీ అన్సారీ, ముస్లిమ్ యుతుల్లా, బషీర్ అహ్మద్ గార్లు ఒకవారం రోజులుగా చర్చలు జరిపిన ఫలితముగా ఢిల్లీలో రాబోవు మే 6, 7, 8 తేదీలందు అఖిలభారతజాతీయ ముస్లిముల సమావేశం జరుపుటకు నిశ్చయింపబడెను. ఈసమావేశము దేశముయొక్క ప్రస్తుత రాజకీయస్థితిని ఆలోచించును. (అ. ప్రె.)

అఖిల భారత బ్రాహ్మణుల మహాసభ

అమృతసర్, ఏప్రిల్ 8:

అఖిలభారత బ్రాహ్మణుల తృతీయ మహాసభ శ్రీ జగద్గురు శంకరాచార్యుల వారి అధ్యక్షతను యీ దినం మధ్యాహ్నం యిక్కడ జరిగెను. దేశ సంఘమును అభివృద్ధి పరుచుకొనేందుకు బ్రాహ్మణులు పాటుపడవలెని పండితధాతూరు దత్తాగారు సభ ప్రారంభోత్సవం జరుపుతూ నుడివిరి.

బ్రాహ్మణులు గీతలోను ఉపనిషత్తులలోను తెలుపబడిన రీతిని తమ విధులను అనుసరించవలెనని అధ్యక్షులు శ్రీ శంకరాచార్యులవారు కోరిరి.

సుమారు 5000 మంది సభకు హాజరైరి శ్రీ కే. ఎం. మున్షిగారు రేపు హాజరు

జపాన్ కొత్తయుక్తులు

గుమ్మడికాయదొంగ అంటే బుజాలు తడుముకుంటారా?

అ. ప్ర. యుద్ధవిలేఖరి
అలన్ హంఫ్రీస్

ఏప్రిలు 8: అంగ్లంలో బరపమిచ్చు పదాలను పైకి అరవడం, జర్మనీ, ఇటలీ సైనికులే గాక జపానుసైనికులూ పుపయోగించే యుక్తులలో వొకటి. అయితే జపానువారి యుక్తిని ప్రయోగించడంలో కనబరచిన తెలివితేటలు, చెడక బడనీగ్రో కథను స్ఫురణకు తెస్తోంది. వంట ఇంట్లో ఏదో చప్పుడిఅవుతూవుంటే 'ఎవరక్కడ?' అని ఇంటాయన కేకవేసినాడు. 'ఎవ్వరూలేరు. మేమే కోడిపిల్లలం' అని నీగ్రో వాడు జవాబిచ్చాడు.

అదేమాదిరి జరిగింది బర్మారంగంలో ఒక సంఘటన. మసక చీకటిలో ఒకచిండిట్ స్థావరాన్ని సమీపింప యత్నించే ఒక జపాను దళం విపరీతమైన చప్పుడు చేసింది. ఈ చప్పుడు జపాను సైనికులకే చింతగా వినిపించింది. ఇంతలో ఒకడు "జపానువాళ్ళెవ్వరూ ఇక్కడలేరు" అని కేకవేసినాడు.

"కొత్తయుక్తులు"అనేపేర్లిక్రింద ఓసంఘటనను వర్ణించిన అధికార నివేదిక "ఈ ఆటలు సాగలేదు." అని ముగించింది.

చిండిట్స్ తోబాటు నేను బర్మాలోకి పోయివున్న సైనికులలో ఇదివరకు ఈ ప్రాంతంలోనే సివిల్ వుద్యోగాలను చేసిన వారు ఎందరోవున్నారు. ఇందులో ఒకరు నేడచటి పరిస్థితుల వర్ణించుతూ జపాన్ క్రింద అక్కడి స్థితి ఎంత ఘోరమైందో వివరించారు. ఇతరప్రాంతాలలో మాదిరే ఇక్కడా అవసర సామగ్రి ధరలు మహాదారుణంగా పెరిగిపోయినయ్. చౌక జపాన్ సరుకు కూడా విపరీతమైన ధరలకు విక్రయించబడుతూ వుంది. వరిచేలు చాలా భాగం సాగుకు లాయిఖీ లేవు. ఎందర్నో నిర్బంధించి కూలిపని చేయిస్తున్నారు. ఎద్దుల్నీ, ఏనుగుల్నీ కూడా స్వాధీనం చేసుకొని బండపన్లు చేయిస్తున్నారు. చాకిరీకి తట్టుకోలేక ఎన్నో ఏనుగులు అసువుల వీడినవి. ఇందువల్ల మరో కొత్త సమస్య ఏర్పడింది. బర్మాసౌభాగ్యం అడవులమీద ఆధారపడివుంది. ఏనుగులు చావడంతో అడవుల అభివృద్ధికి అంతరాయం కలిగింది.

"జపానువారు బర్మీయులను ఎన్నో విధాల వంచించ యత్నిస్తున్నారు. ఇటీవల వారొక కొత్త వివాదాన్ని బయలు దేరదీసినారు. 'జపానువారు మీకొసగిన స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకొండి" అన్నది ఈ క్రొత్తపదం. ఉత్తర బర్మాలోని గ్రామపెద్దలకు ఈ ధోరణిలోనే ఉపన్యాసాల నిస్తూ వారిమధ్య ప్రచారం సాగించారు. అసలు త్వరలోనే తాము ఉత్తరబర్మాను వదలిపోతున్నాం అని కూడా జపానువారు చెప్పేస్తున్నారు అక్కడి ప్రజల్లో తమయెడల నమ్మకం కలిగించడానికి. ఈప్రచారానికి తక్షణ, అంతిమలక్ష్యాలు రెండు వున్నాయి.

మణిపూర్ పైవారు సాగించే దండయాత్రకూ తమ సరళరా రహదారులపై చిండిట్స్ సాగించే దాడుల ప్రతిఘటించుటకూ, ఉపకరించే ఎలాంటి సహాయమైనా వారికి కావాలి మిత్రసేనలు తమ్ము ఉత్తరబర్మానుంచి తరిమివేసినప్పుడు, శీతమతపున పోరాటం సాగించుటకుకూడా బర్మీయులు కావాలి.

సరిహద్దుయుద్ధం

1 వ పేజీ తరువాయి

"ఇవ చీకటిరాత్రిళ్లలో లక్ష్యాలు కన్పించకపోయినా, జపాన్‌వారిల గనుక నాన్ని మందగింపచేయడానికి మిత్రవిమానాలు ప్రతిమైళులోనూ బాంబులు జారవిడుస్తూవున్నాయి. కలేవా, కైంగ్, కొన్నీ, యూలగద్దకున్న శత్రువుల అగ్రస్థపయి కేంద్రాలపై మన బాంబరులు దాడిచేసి, పగటిపూట విమానదళాలు సాగించుచూవున్న దాడులు బాగా ఫలించునట్లు చేస్తున్నాయి. కుహకస్థానములందు శత్రువునిర్మించిన స్థపయి కేంద్రములను, మళ్లీ నిర్మించుకోడానికి అవకాశం చిక్కకుండా నిర్మూలనం అవుతున్నాయి విమాన చర్యలఫలితంగా.

ఆక్రమితనయాంపై మిత్రవిమానదాడి

కలకత్తా, ఏప్రిల్ 8:

సర్ జాన్ వాల్‌వెల్ గారి తృతీయ కూకవిమానదళము మార్చి 25 వ తేదీన ఆక్రమిత నయాంలోకి పోయి శత్రువుల సరళరా శిబిరములు కేంద్రాలు మట్టుపెట్టివేసివచ్చాయి. ఈ బాంబు మోల్డింగ్ బాంగ్ కాన్ రైలుమార్గంమీద తమ దాడిని కేంద్రీకరించిరి. శత్రువుకు చాలా నష్టం వాటిల్లింది. మన స్థావరాలనుంచి 1400 మైళ్లు లోపలికివెళ్లి ఈ కార్యాన్ని సాధించింది విమానదళం.

ఏతా యుదు విమానాలకు కొద్దిగాటి నష్టం జరిగిందేగాని, మిగిలిన విమానా

కస్తూరిబాయి నిధి

శ్రీ బులుసు సాంబమూర్తిగారి ప్రకటన

చెన్నపట్నం, ఏప్రిలు 9:

ఆంధ్రదేశంలో శ్రీమతి కస్తూరిబాయి నిధి వసూలు సందర్భమై మాజీ అసెంబ్లీ స్పీకర్ శ్రీ బులుసు సాంబమూర్తిగారు ఇలా ప్రకటిస్తున్నారు:

"నిధివసూలు చేయడంకోసం ఆంధ్ర ప్రాంతీయల్ కమిటీ నిర్మాణమైనది. ఈ కమిటీ సమావేశం జెజవాడలో ఏప్రిల్ 15 వ తేదీన ఉదయం 9 గం॥కు శ్రీ సి. రాజగోపాలాచారిగారి యిల్లో జరుగుతుంది. కమిటీ కన్వీనర్ శ్రీ జెజవాడ గోపాలరెడ్డిగారు కమిటీ సభ్యులందరు తప్పక సభకు రావలెనని ఆహ్వానిస్తున్నారు. పక్షు, కక్షు వివక్షతలేక ఆంధ్రులందరు ఈ నిధికి సహాయపడవలెను.

తోళ్లరవానా కంట్రోలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:

తోళ్లవ్యాపారస్థులు ముందుగా అనుమతి పొందకుండా తోళ్లను రైళ్ళలో ఏప్రిలు 10 వ తేదీనుండి ఎక్కడికీ పంపరాదని ప్రభుత్వపు టుత్తరవు వెలువుచున్నది.

ఇందుకుగాను భారతదేశము ఈక్రింది 6 మండలాలుగా ప్రభుత్వము విభజించి యున్నది. లాహోరు, ఆగ్రా, కాన్పూరు, బొంబాయి కలకత్తా మదరాసు.

ఈ మండలములలో ఒకచోటనుండి మండలకేంద్రస్థలముకు తోళ్లనుపంపుటకు అనుమతి అక్కరలేదుగాని ఒకస్థలము నుండి యింకొక స్థలానికి రైలులో సరకు రవానా చేయవలంటే తప్పక అధికారుల అనుమతి పొందవలెను ఈనిర్బంధాలు 6 వ మండలమైన మదరాసుకు వర్తించవు. సెన్నరాష్ట్రంలో స్థలములు నుండిగాని భారతదేశములో ఎక్కడికైనా తోళ్ళను అనుమతి లేకయే పంపవచ్చును. (అ ప్రె)

రష్యన్ రంగంలో శత్రువుకు అధికనష్టం

మాస్కో, ఏప్రిల్ 9:

"స్కాలాకు పశ్చిమంగా చిక్కువడిన నాజీసేనల తుడిచివేయడానికి రష్యనులు తీవ్రయుద్ధాలను సాగించుతూ వున్నారు. సోవియటు వుచ్చునుండి తప్పించుకోడానికి నాజీలు, చేస్తున్న ప్రయత్నాలన్నీ విఫలమైనయ్." అని గతరాత్రి జెలువడిన సోవియటు ప్రభుత్వప్రకటన తెల్పుతూ వుంది.

స్టానిస్లావ్ ప్రాంతంలో మూడుకిల్లా పట్నాల నాక్రమించినవని, అనేకజనావాసముల స్వాధీనం చేసుకున్నవనీ చెర్నాటీ ప్రాంతంలో నాలుగుకిల్లా పట్నాలను స్వాధీనమొనర్చుకున్నవనీ, శనివారంనాటి సోవియటు ప్రకటన తెల్పుతూవుంది.

ఒడెస్సాకు ఎనిమిదిమైళ్లదూరంలో వున్న, ఒక ప్రదేశాన్నికూడా సోవియటు సేనలు ఆక్రమించినట.

నిన్నటిదినం అన్నిరంగాలలోనూ, 40 జర్మనుటాంకులనూ, 92 విమానాలనూ ధ్వంసం చేసినట్లు అధికారప్రకటన వల్ల తెలియుచున్నది. (రాయిటర్)

న్యూఢిల్లీ, ఏప్రిలు 9:

కలకత్తాలో జరుగు గరిష్ట కనిష్ట ధరలను నిర్ణయిస్తూ ఇండియా ప్రభుత్వం ఒక ఉత్తరవు గావించియున్నది. ఇండియన్ జూట్ రకమైన ముడిజనుము మణుగు 1 కి గరిష్టధర రూ 17 కనిష్టధర రూ 15 అని నిర్ణయింపబడెను. (అ. ప్రె.)

కీ॥ శే॥ జరుగుమల్లి సాంబశివరావుగారు

తిరుపతి, ఏప్రిల్ 8:

శ్రీ జరుగుమల్లి సాంబశివరావుగారు నిన్నటిదిన మనట స్వర్గస్థులైనరని తెలుపుటకు విచారించుచున్నాము.

సాంబశివరావుగారు, ఆంధ్రపత్రికా సంపాదకవర్గమున పనిచేసిన పర్వదినముల కాలము పనిచేసిరి. ఇటీవల వీరు తిరుపతి నుండి ప్రకటింపబడుచుండిన తెలుగు హరిజన్ పత్రికకు సంపాదకత్వము వహించి నిర్వహించిరి.

ధాన్యం యంత్రములు



ధాన్యం ముడి విత్యాంచేతితో చేయు యంత్రములు తయారగుచున్నవి. దినమునకు 8 గంటలలో 16 బస్తాలు ధాన్యం విసరవచ్చును. విలువనే నిర్ణయింపనగు మూలకచదు. ఖరీదు రూ 225/- రూ 100/- అడ్వాన్సుతో అడ్డరు యిచ్చిన తయారుచేయబడును.

శ్రీ కృష్ణాశ్రమము
(హరిజన పారిశ్రామిక పాఠశాల)

ముఖ్య గమనింపు

ఆనందసుధ:- బలహీనతకు, అందువలన కలిగిన నపుంసకత్వాదులకు 8 బా॥ రు. 2/8

సుధాకస్తూరివటి:- ఆజీర్తము, జ్వరము మొ॥ వ్యాధులకు 50మా॥ అ. 8

ఆరోగ్యసుధ:- నపుంసక మేహ వ్యాధులకు 60 మా॥ రు. 4

స్త్రీసుధ:- స్త్రీల నపుంసకత్వాదులకు 60 మా॥ రు. 3

భృంగామలకతైలం:- నపుంసకత్వాదులకు 4 బా॥ రు. 1

మాదీఫలరసాయనం:- నపుంసకత్వాదులకు 4 బా॥ రు. 1

పై మందులు అందరికిని విధిగా నప్పుడుచేయబడును. మా వద్ద అంకము 250 రకముల మందులు కలవు.

డా॥ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు
రాజమండ్రి (M. S. M. Ry.)

ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన మొత్తములు యిప్పుడు దినవ తెలిపిన వడ్డీరేటుకు తీసికొనబడును.

3	నెలలకు సం॥ నకు	2%
4	,, ,,	2¼%
5 & 6	,, ,,	2½%

అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 15-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.



వేయి నినవి శ్రేష్టమైన కాఫీ, మామూలు రకాలు తక్కువ దరలకు యింగా లభించుచున్నవి. రాయల్‌బోల్టు, టేబుల్‌బ్రాండు, ఫీబరీ.

అత్యద్ధగా మక్కువచేసి, నేయింగలదిన యానాణ్యమైన విత్తులు ప్రత్యేకమైన నీలగిరినుండి సెలెక్టుచేయబడినవి.

పొడిచేసినవి స్టేన్సు రెడీటేబిల్, నాణ్యమైనది. పొడిచేసిన కాఫీ, సరసమైనదరలకు లభించును.

మేము మామూలుగా వర్తకులకు టిన్నులలో సరఫరా చేయుటకు అనువార్యమైన పటంకములు అడ్డు తగిలినవి. కాని పత్రికల్లకు భారీగా సరఫరాలు పంపబడుచున్నవి.

Stanes

శ్రేష్టమైన

స్టేన్సు కాఫీ

టి. స్టేన్సు అండ్ కో., లిమిటెడ్,
మాసేలంగు పేటంట్సు,

ది యునైటెడ్ కాఫీసప్లయి కంపెనీ, లిమిటెడ్, కోయంబత్తూరు.

మద్రాసు ఏజెంట్లు: సెంట్రల్ విక్టోరియా బ్రదర్సు, 12 అండ్ 13, బైనాలబాను, మద్రాసు.

టిపి యేజంట్లు:—అప్పుసామి అండ్ కో., కాలేనేవన్ గార్డన్ లైన్సు, కెప్పాలం పోస్టు, తిరుచునాపల్లి.

కుంభకోణం యేజంటు:—ఎం. అలగప్పిళ్ళ, మర్చెంట్సిల్ యేజంటు, రైల్వేస్టేషన్ హనుమాన్‌కోయిల్ రోడ్, కుంభకోణం.

తిరునల్వేలి యేజంటు:—ఎస్. కె. రామనాథన్, జనరల్ మర్చంటు, తిరునల్వేలి.

తిరువేంద్రం యేజంటు:—జి. ఆర్. హరిహరన్, వెంకటాయ్, బ్రాడ్, తిరువేంద్రం.

కోయంబత్తూరు డిపో యేజంట్సు:—పి. ప్రాబర్ & కో., రాజా స్ట్రీట్, కోయంబత్తూరు.

సేలం యేజంట్లు:—మెసర్సు వెంకటేశ్వర అండ్ కో., సేలం టౌన్ రైల్వే స్టేషనువద్ద, సేలం.

కాలికాట్ యేజంటు:—కరణం హనుమంతరావు, మర్చంటు, యేజంటు, కాలికాట్.

బెజవాడ యేజంటు:—ఎస్. పి. హెచ్. మల్లిఖార్జున, హార్డ్వేర్ మర్చంట్సు, రిపబ్లికు పేటు, బెజవాడ.

కుంభకోణం యేజంట్సు:—స్టేన్సు కాఫీ అండ్ జనరల్ యేజన్సీ, 77, అమ్మన్ సన్నిధి వీధి, కుంభకోణం.

"లివర్‌టోన్"

నట్టల కడుపులో పట్టవ్వదు.

కాపీ అమ్మకానికి

40 మాత్రలపెట్టె 1-2-0
రెసోపిల్ ప్యాకెట్ 0-1-0

నిర్భయముగా వాడవచ్చును

స్టాకిస్టు, మలేరియా బెజవాడ.
ట్రావెంకుండ్ మద్రాసు, అరుణాచలాచారి & వీధి
వద్దనూ లభించును. త్రిప్లికేన్

ఐ.సి.ఎస్. ఉద్యోగికేసు

శ్రీ వి. ఉద్దండరామపిళ్లెగారిసాక్ష్యం

రాజమహేంద్రవరము, ఏప్రిల్ 6:

శ్రీ టి యస్. స్వామినాథన్ ఐ. సి. యస్, ఇదివరలో రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుకోర్టులో బెంచిక్లార్కుగా పనిచేసిన శ్రీ కె. అచ్యుతరామయ్యగార్లమీద తేబడిన క్రిమినలుకేసులో ప్రాసిక్యూషన్ పక్షమున యిద్దరుసాక్షులను ఏప్రిల్ 5-6 తేదీలలో స్పెషలు మేజస్ట్రేటు రావుబహద్దరు టి యస్. రాజమన్నారుగారు విచారించిరి.

ప్రాసిక్యూషన్ పక్షమున 114 వ సాక్షిగా మోటారుకొండ్రయివరు శ్రీ గొండేశ సత్యంగారిని విచారించిరి.

115 వ సాక్షిగా మదరాసులో అసిస్టెంటు లేబరుకమిషనరుగా పనిచేయుచున్న శ్రీ వి. ఉద్దండరామపిళ్ళగారిని విచారించిరి. తాము 1943 ఫిబ్రవరి 17 వ తేదీ మొదలు 1944 జనవరి 20 వ తేదీవరకు రాజమండ్రి సబుడివిజనలు మేజస్ట్రేటుగా పనిచేసితిమనియు, తాము చార్జి తీసికొనినప్పటికి శ్రీ బి. వీరభద్రయ్యగారు రెండవ ముద్దాయిపై రెండు-మూడు ఫస్టు ఇన్‌ఫర్‌మేషను రిపోర్టులను పోలీసువారికి పంపిరనియు, పోలీసువారు తమ ఎదుట రెండవముద్దాయిపై చార్జిషీటులను దాఖలుచేసిరనియు శ్రీ ఉద్దండరామపిళ్ళగారు చెప్పిరి. తూర్పుగోదావరిజిల్లా కలక్టరుగారు రెండవ ముద్దాయి పనిచేసిన కాలములోని సబు కలక్టరు ఆఫీసు రికార్డులను పూర్తిగా తనిఖీచేయమని ఆజ్ఞాపించిరనియు, తాము రికార్డులను పూర్తిగా తనిఖీచేసితిమనియు, సమస్తమీద (రెండవ ముద్దాయి) డిపార్టుమెంటులుగా చర్యతీసికొంటిమని యు సాక్షి చెప్పెను. తమ కోర్టులో రెండవ ముద్దాయిమీద దాఖలుచేయబడిన కేసులను రాజమండ్రి ఎడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగారి కోర్టుకు ట్రాన్సఫర్ చేసితిమని సాక్షి చెప్పెను. వసూలు కావలసిన జరిమానాలు లిస్టును శ్రీ కె. సుబ్రహ్మణ్యము తయారు చేసెననియు, శ్రీ అయ్యన్న దానిని సూచి పర్టిషై చేసెననియు, 1943 జూన్ ఆఖరున తాము సరిమాచితిమనియు సాక్షి చెప్పెను. వసూలు కాని జరిమానాలకు వారంటులను పంపితిమనియు, ఇదివరలోనే కొన్ని కేసులలో జరిమానాలు వసూలు అయినట్లు పోలీసువారు రిపోర్టులు పంపుచు తమవద్దకు రసీదులు పంపిరనియు, మరికొన్ని కేసులలో పార్టీలు తాము సొమ్ము చెల్లించిన రసీదులను, రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుకోర్టుకు పంపిరనియు సాక్షి చెప్పెను. అంతేకాక యీ కేసులను గురించి విచారించమని పోలీసువారికి సాక్షి వ్రాసెను. పోలీసువారికి యీ కేసులను విచారించమని వ్రాసినప్పుడు తా మేమియు విచారణ జరపలేదనియు, పోలీసువారు పంపిన రిపోర్టులపై, పార్టీలు పంపిన రసీదులపై ఆధారపడి పోలీసువారికి రిపోర్టు వ్రాసితిమని సాక్షి చెప్పెను. 27½ తులముల బంగారము, 400 రూపాయలనోట్లకు సంబంధించిన కేసులను గురించి మాత్రము తాము విచారించితిమనియు, పార్టీయే స్వయముగ వచ్చి, స్వదస్తూరితో రిపోర్టు వ్రాసియిచ్చెననియు సాక్షి చెప్పెను. జరిమానాల వాకీలిస్టును తయారు చేయునప్పుడు గతసంవత్సరపు ఫయిన్సు రెమిటెన్సు రిజిష్టరుకు, జరిమానాలసీదు పుస్తకమునకు వెదికితిమనియు, 31-7-37 మొదలు 26-4-40 తేదీల వివరములుగల రెమిటెన్సు రిజిష్టరు దొరకలేదనియు, తమకు ముందు సబుకలక్టరుగా పనిచేసిన శ్రీ బి. వీరభద్రయ్యగారు వప్పగించిన రిజిష్టరులు తప్ప యింకేమియు దొరకలేదనియు సాక్షి చెప్పెను. గవర్నమెంటుగారు తూర్పుగోదావరిజిల్లాకలెక్టరుగారికి పంపినడాక్యుమెంటులలిస్టు కాపి తమకు 1-11-43 తేదీని అట్టి సమయము, ఆఫీసును వెదుకుచుండగా ఒకదస్త్రము దొరకెననియు ఆ దస్త్రములోని రికార్డులకు లిస్టు తయారుచేసితిమనియు సాక్షి చెప్పెను. 14 అయిటములక్రింద, సుమారు వెయ్యిరూపాయలు, కొంత అస్తి రెండవముద్దాయి అపహరించినట్లు పోలీసువారు రిపోర్టులను పంపితిమనియు సాక్షి చెప్పెను. ఇంతేకాకుండా రెండవముద్దాయి యింకా కొన్ని అయిటములలో ద్రవ్యము అపహరించినట్లు పోలీసువారికి రిపోర్టులు పంపితిమని సాక్షి చెప్పెను.

శ్రీ స్వామినాథన్ గారి వకీలు రావుబహద్దరు అవసరాల రామారావుగారు క్రాసుపరీక్ష చేయగా జరిమానా రిజిష్టరులోని కొన్ని చెలాను నెంబరులు, తేదీలు పద్ధతి అబద్ధములని తేలినవనియు, చెలాను నెంబరులకాని, తేదీలుకాని ఒకటవ ముద్దాయి దస్తూరిలో లేవనియు సాక్షి చెప్పెను. అస్తుల 3 పట్టాలలోని రు 10-4-0 కు సంబంధించిన విషయములో కూడ చెలాను నెంబరు, తేదీ పద్ధతి అబద్ధములనియు ఒకటవ ముద్దాయి దస్తూరిలో లేవనియు సాక్షి చెప్పెను. ఈ అబద్ధపు చెలాను నెంబరుల పద్దకాని, తేదీలపద్దకాని స్వామినాథన్ గారి ఇనిషియల్సు లేవని సాక్షి చెప్పెను.

ఇంకను క్రాసుపరీక్ష చేయగా ప్రాసిక్యూషను సాక్షి (58) శ్రీ జోస్యుల యజ్ఞనారాయణ మీదను, రెండవ ముద్దాయి మీదను ఐదు రిపోర్టులను పోలీసువారికి పంపితిమని సాక్షి చెప్పెను. ఈ రిపోర్టులు ప్రస్తుతకేసుకు సంబంధము లేవనియు, స్వామినాథనుగారి కాలములోనివి కావనియు, అందుచేత రికార్డు చేయకూడదనియు పబ్లికు ప్రాసిక్యూటరు శ్రీ రెబ్బాప్రగడ సుబ్బారావుగారు వాదించిరి. తక్కిన ఆఫీసరుల కాలములో కూడా రెండవ ముద్దాయి ధనము అపహరించెననియీ రిపోర్టులవలన తేలుననియు, అందుచేత ఒకటి, రెండు ముద్దాయిల పద్దకుర్చలేదని రుజువుచేయుటకు వీలగుననియు శ్రీ అవసరాల రామారావుగారు వాదించిరి. శ్రీ జోస్యుల యజ్ఞనారాయణగారు ప్రాసిక్యూషన్ పక్షమున 58 వ సాక్షిగా సాక్ష్యమిచ్చుచు తమమీద యఫ్. ఐ. ఆర్.లు వున్నట్టు అంగీకరించ లేదనియు, యీ రిపోర్టుల వలన వారిమీద యఫ్. ఐ. ఆర్. లు వున్నట్టు స్పష్టమగుననియు, అందుమీద వారి సాక్ష్యమునకు ఎట్టి విలువ యివ్వనచ్చునో స్పష్టమగుననియు శ్రీ అవసరాల రామారావుగారు వాదించిరి. ఈ రిపోర్టులన్నను పోలీసువారు యజ్ఞనారాయణగారిమీద ఎట్టికేసులు పెట్టలేదని స్పష్టమగుననియు, ఒకటవ ముద్దాయికి వ్యతిరేకముగా సాక్ష్యమిచ్చుటకు అంగీకరించుటచే పోలీసువారు శ్రీ జోస్యుల యజ్ఞనారాయణగారిమీద కేసులు పెట్టలేదని స్పష్టమగుననియు శ్రీ అవసరాల రామారావుగారు వాదించిరి. మేజస్ట్రేటుగారు పబ్లికు ప్రాసిక్యూటరుగారి వాదనను మేజస్ట్రేటుగారు అంగీకరించలేదు.

1943 క్రయము నెంబరు 65, 214, 299 కేసులలో రెండవముద్దాయిపై తాము పోలీసువారికి రిపోర్టులు పంపితిమని సాక్షి చెప్పెను. ఈకేసులకు సంబంధించిన పొమ్ములు 18-11-42, 5-9-42, 21-9-42 తేదీలలో స్వామినాథన్ గారి తరువాతి సబుకలక్టరులుగా వచ్చినవారి కాలములో అపహరింపబడెనని సాక్షి చెప్పెను. ఈ నెంబరులు యీకేసుకు సంబంధించిన చార్జిషీటులో కూడ వ్రాయబడియున్నవని సాక్షి చెప్పెను.

యాల్సాను ఆచరణలో పెట్టకపోవుట వలనగాని, యాల్సాకు వ్యతిరేకముగా వెళ్లుటవలనగాని ధనము అపహరించుటకు వీలయ్యెనేమో విచారించమని జిల్లాకలెక్టరుగారు సాక్షికి ఉత్తరము వ్రాయగా వారికి 30-8-43 తేదీని జవాబు వ్రాయుచు పోలీసువారు తగినశ్రద్ధతీసికొని ఆఫీసరులే రసీదులు యివ్వవలెనని పట్టుపట్టనందున రెండవ ముద్దాయి పై ఆర్డరు రసీదులకు, ధనాపహరణమునకు వీలయ్యెనని సాక్షి వ్రాసెను. ఈస్టేటు మెంటును రికార్డుచేయకూడదని పబ్లికు ప్రాసిక్యూటరుగారు వాదించిరి. జిల్లామేజస్ట్రేటుగారికి పంపిన రిపోర్టులో సాక్షి యీ ముక్కలు వ్రాసినమాట నిజమనియు, ఆ మాటలు పోలీసువారు ఒకటవ ముద్దాయిపై ఎందుకు కేసుపెట్టిరో, వారి ఉద్దేశమేమో తెల్పుట అవసరమనియు ఒకటవ ముద్దాయికకీలు రావుబహద్దరు అవసరాల రామారావుగారు వాదించిరి. పబ్లికు ప్రాసిక్యూటరుగారి వాదనను మేజస్ట్రేటుగారు అంగీకరించలేదు.

రెండవ ముద్దాయి క్రాసుపరీక్ష చేయగా రెండవ ముద్దాయిపై సుమారు 35 రిపోర్టులు పోలీసువారికి పంపితిమని సాక్షి చెప్పెను. విచారణ జరుగుచుండగా రెండవ ముద్దాయి పోలీసువారికి, పార్టీలకు యిచ్చిన బై ఆర్డరు రసీదులను చూపితిమనియు, ఈ రసీదులు చాలవరకు స్వామినాథన్ గారి కాలమునకు చెందుననియు సాక్షి చెప్పెను. సమస్తాలు బై ఆర్డరు రసీదులయిచ్చుట మామూలు లేదనియు, 2-4-43 తేదీని పంపిన యఫ్. ఐ. ఆర్‌లగురించి రెండవ ముద్దాయితో సంప్రదించలేదనియు బై ఆర్డరు రసీదులు గురించి ఒకటవ ముద్దాయిని అడుగలేదనియు సాక్షి చెప్పెను.

సొమ్ము ఎవరికి చెల్లించినది పోలీసువారిని అడుగలేదనియు, తాము పోలీసువారికి రిపోర్టు పంపినప్పుడు రెండవముద్దాయి ఏ పరిస్థితులలో బై ఆర్డరు రసీదులు యిచ్చినది తమకు తెలియదనియు సాక్షి చెప్పెను. అనంతపురంజిల్లాలో ఒకటవ ముద్దాయి క్రింద 10 సంవత్సరముల క్రిందట రివిన్యూ ఇనస్పెక్టరుగా పని చేసితిమని సాక్షి చెప్పెను.

శ్రీ ఎగ్జామినేషనులో యాల్సాను ఎవరు వ్యతిరేకముగా వెళ్లిరి అను విషయమును గురించి ప్రత్యేకముగా ఏమీ విచారణ జరుపలేదనియు, యీ విషయమును జిల్లా మేజస్ట్రేటు గారికి వక్కటికిమాత్రమే తెల్పితిమనియు సాక్షి చెప్పెను.

115 వ సాక్షి సాక్ష్యము పూర్తియైన పిమ్మట కోర్టువారు నేటికి విచారణ ముగించిరి.

ఈస్టరు సెలవులు తరువాత ఏప్రిల్ 10 వ తేదీని తిరిగి విచారణ ప్రారంభమగును. (స్వ. వి.)

సహకారస్టోర్సు ఉద్యమము

ప్రభుత్వము వారి అనాదరణ

నరసింహదేవర సత్యనారాయణ

సహకారోద్యమము భారతదేశములో నేమి, మన రాష్ట్రములో నేమి ముఖ్యముగా పరపతి వ్యాపారముమీదనే గత నలుబది సంవత్సరములనుంచి వ్యాప్తిగాంచినది. యుద్ధము ప్రారంభించిన తరువాత యీ మధ్యనే ప్రభుత్వమువారు పరపతితరవ్యాపారమునిమయమై కూడ అభిమానము చూపుచున్నారు. సైనికులకు కావలసిన పరికరముల సప్లయివిషయములో వార్ ఆర్డర్లు సహకారసంఘములకు కూడా యిచ్చుచున్నారు. ముఖ్యముగా బట్ట, పాలు, వలలు మొదలగు సాధనసామగ్రి సహకారసంఘములద్వారా సరఫరాచేయుటకు ప్రభుత్వమువారు హెచ్చరికచేసి ఆర్థికముగా సహాయము యిచ్చుచున్నారు. దేశములో సైనికులకే కాకుండగా ప్రజాసామాన్యమునకు కూడా ఆహారపదార్థములు కూడా కొరతబడుటతోడనే అనేకవస్తువులు కంట్రోలుపెట్టి ప్రభుత్వమువారు వాటిని ప్రజాసముదాయమునకు అందుబాటులో పెట్టుటకు వస్త్రములకు లైసెన్సులు యిచ్చుటయే కాకుండగా సహకారసంస్థలద్వారా వీటిని సరఫరా చేయుటకు ప్రోత్సహించుచున్నారు. గత పాలన జి. ఒ. 397. రెవలస్యెంటు 26-8-43 తేదీ ఉత్తరువు ప్రకారము మదరాసు రాష్ట్రములోని 34 పట్టణములలో 14 కేంద్ర సహకారస్టోర్సు ద్వారాను, 65 ప్రాథమికస్టోర్సుద్వారాను ఆహారపదార్థముల స్కీమును అమలులో పెట్టి ఈ ప్రణాళిక ఒక సంవత్సరము అమలులో పెట్టుటకు నిశ్చయించిరి. అనుభవమునుబట్టి యితరప్రాంతములలో కూడ అమలులో పెట్టుటకు ప్రభుత్వమువారు ఆమోదించిరి. ఈ ప్రణాళికప్రకారము ఆయాపట్టణములలో నివసించు ప్రజలకు మూడు నెలలకు కావలసిన ఆహారపదార్థములు నిలువచేయుటకు యిందుకు కావలసిన ద్రవ్యము కోఆపరేటివు సెంట్రలు బ్యాంకులద్వారా కేంద్రస్టోర్సు సంఘములకు సరఫరా చేయుటకు యిందుకు ప్రభుత్వమువారు 32 లక్షల రూపాయీలకు రాష్ట్రీయ సహకారబ్యాంకువారు అప్పులు యిచ్చిన మొత్తమునకు హామీయుండుటకు ప్రభుత్వము వారు ఆమోదించిరి. ఈ స్కీము నడుపుటకు రాష్ట్ర మొత్తమున సహకారోద్యమములో పనిచేయుటకు ఒక బాయింటు రిజస్ట్రారు వారిని 18 సబుజస్ట్రార్లు సూపరు వైనిమిత్తము 12 సబుజస్ట్రార్లు స్టోర్సు మేనేజర్లను 25 సీనియరు యినస్పెక్టర్లను, సిబ్బందిని ప్రత్యేకము నిచ్చి స్కీము ఒక సంవత్సరము అమలులో పెట్టి పనిచేయించిరి. ఈ స్కీము జిల్లాలలో బాగుగ పనిచేసినదని రిజర్వుబ్యాంకు అధికారులు మెచ్చుకొనిరి. రాష్ట్రమొత్తమునీద కేంద్రస్టోర్సులద్వారా ఒక కోటిరూపాయిల వ్యాపారము జరిగినది. ప్రాథమికస్టోర్సు ద్వారా మరియొక కోటిరూపాయిల సూలగ్నమతో ఆహారపదార్థముల బదువాడా జరిగినదని డిశంబరు నెలాఖరు వరకు నేర్చిన ప్రాథమికస్టోర్సు లెక్కలు రుజువుచేయుచున్నవి. ఈ స్కీము ఒక్క సంవత్సరము అమలులో పెట్టుటతోనే నివిగమంపులములో కేంద్రస్టోర్సు సంఘములు వర్ధిల్లి వేయికి మించి ప్రాథమికస్టోర్సు సంఘములు ప్రబలి మొత్తము రెండు కోట్ల రూపాయిల వ్యాపారము సాగించి ప్రజలలో విశ్వాసము కలిగించినది. సహకారస్టోర్సులలో సిసలైనధరలకు కంట్రోలుసరకు లన్నియు లభ్యమగుచున్నవి. దళారీ వ్యాపారస్థుల వ్యాపారము సాగనీయకుండగా మార్కెట్టులో పదార్థములు పెట్టి జనసామాన్యమునకు అందుబాటు చేయుచున్నది. ఇందుమూలము లాభపాటి దళారీలకు చాలకష్టము ఉత్పన్నమగుచున్నది. సామాన్యజనులకు మోసంపు లేకుండగా అసలుధరవరలకు ఆహారపదార్థములు లభ్యమగుచున్నవి. ఈ సంగతి మదరాసు వాస్తవ్యులకు ట్రిప్లికేసస్టోర్సు ద్వారాను, బిబి; పట్టణవాస్తవ్యులకు ఆయా జిల్లా సహకారస్టోర్సుద్వారాను, అనుభవమగుచున్నది. ఇప్పుడు ప్రభుత్వమువారు దళారీలు జరుపు ఆందోళనమూలమునవో, లేక వ్యక్తులకు లాభకరముగచేయవలెనే యుద్దేశ్యముతోనో, ఒక్కసంవత్సరములో పెట్టి స్కీము అమాంతముగా పిచ్చికపై కప్పాయుధము ప్రయోగించినట్లు సహకార పరపతితర వ్యాపారము అడుగంటునట్లు యీ స్కీము రద్దు చేసినట్లు బడ్జెట్టులో పొమ్ము తీసివేసిరి. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రభుత్వమువారు గ్యారంటీ అమలులో నుంచి తీసివేసిరి. 2 మాసములలో ఉద్యోగుల పదవిని బర్తరఫుచేయుటకు అనుమతించిరి. ఈవిషయము చాలతనాలోచితమైనపని యని యెల్లరు గర్హింప వలసియున్నది. దేశములో ఆహారసమస్య గత సంవత్సరముకంటె యీసారిని ప్రోత్సాహకరముగ నున్నదని చెప్పలేరు. మరియు పట్టణములన్నిటికోసను మందకు పెద్ద పంచాయితీలలోకూడ ప్రభుత్వమువారు చేపనింగు ప్రవేశపెట్టవలసియున్నారు. ఇట్టి తరుణములో ప్రభుత్వమువారు స్వంతడిపోలు పెట్టితైనను నడిపింపవలెను. లేదా, తగిన సాధనసంపత్తి, అనగా ఉద్యోగుల నిచ్చి సహకార స్టోర్సు ఉద్యమము ద్వారా ప్రజాసామాన్యమునకు ఆహారపదార్థములు లభ్యమగుటకు తగు సదుపాయము చేయవలెను. అట్లుగాక వ్యక్తులకు లైసెన్సుల నిచ్చి వారినే ఆహారపదార్థములను సప్లయిచేయుమనే యెడల బ్లాకు మార్కెట్టులోనే పదార్థములు విస్తారముపోవుటను నేడు కళ్లార చూచుచున్నాము. పంచదార, సిమెంటు, కాగితము, ఇతర పదార్థములు యెట్లు వ్యక్తులు లైసెన్సులు పొంది బ్లాకు మార్కెటులో పెట్టి అక్రమముగా ద్రవ్యార్జనము చేయుచున్నారో అందరికి తెలియును. రాష్ట్రములోనిసహకారులే కాక ప్రజాసామాన్యము యీ విషయమై ప్రజా ఆందోళనము సలిపి యుద్ధము అంతయు చేయవరకు గతిలేకుండా అమలులో ఉన్న స్కీము రద్దుచేయవలెనని ప్రభుత్వమువారిని కోరవలెను. పట్టణములలోను, పల్లెలలోను వివిధ స్టోర్సుద్వారా కంట్రోలుపదార్థములను అమ్ముచేయునట్లు ఆందోళన పలిపినట్లయితే మంటు ఆర్డరు రద్దుపరచునట్లు మా యుబ ప్రజలకర్తవ్యము.

దొంగతనంగసారాయి తయారుచేయుట

25 మంది అరెస్టు - శిక్షలు

మదరాసు, ఏప్రిల్ 5:

పుంగనూరు తా॥ కీలపట్ల గ్రామంలో దొంగసారాయి తయారుచేస్తున్నారని తెలిసికొని మదరపల్లి ఎక్సైజు స్కూల్ ఇన్‌స్పెక్టరు శ్రీ సాయన్న పంతులుగారు ఏడుమంది సబ్ ఇన్‌స్పెక్టర్లతోను, కొంతమంది కానిస్టేబిల్సుతోను వెళ్లి ఆస్థలాలపై దాడిసల్పి 25 మందిని అరెస్టుచేసి 6 గ్యాలన్ల సారాయిని 250 గ్యాలన్లు ముడిగెట్టిన సారాయి స్వాధీనపరచుకున్నారు. మిమ్మట ముద్దాయిలందలు ఇటీవల విచారణచేయబడి అబ్కారీ చట్టం 67 సెక్షన్ క్రింద రు 1200 ల వంతున జరిమానా విధింపబడెను.

స్వ. వి.

థియసాఫికల్ హైస్కూల్ సంవత్సరాంతపు సమావేశ సందర్భంలో 2 ఫారం విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయవర్గమునకు అల్పాహారవిందు చేసిరి. విందుజరిగిన రెస్టారెంటు హెడ్‌మాస్టరు శ్రీ ఆర్. రామచంద్రరావుగారి అధ్యక్షతను విద్యార్థినీ విద్యార్థుల సమావేశం జరిగెను. శ్రీమతి జి. యస్. సులోచన, వి. భాగ్యలక్ష్మి, యు. సరోజ, సి. యస్. ప్రకాశ్, టి. అంజనేయులుగార్లు త్రాగ్యమైన సంగీతం వినిపించిరి. మిమ్మట హెడ్‌మాస్టరుగారు శ్రీ కె. సుబ్బరామప్ప, టి. వెంకటరమణరావు; జి. నరసింహాశర్మ యం. నారాయణాచార్యులు, యస్. కె. త్రివిక్రమరావుగార్లు బాలికాబాలురకు హితోపదేశం గావించిరి: శ్రీమతి సులోచన (మానిటర్) అభినందన వాక్కులతో సమావేశం ముగిసినది. స్వ. వి.

ముద్రపడని వస్త్రాలు

రాష్ట్ర కంట్రోలు కమిషనరుగా రీక్రింది ప్రకటన చేయుచున్నారు:—

మిల్లులలో తయారు కాబడి మధ్య సర్కారు వారివలన తీసుకోబడు నటువంటి స్టాండర్డు బట్టలు, లేక ఏసు ముక్కలు, పాడయినవిన్ని, నిరాకరింపబడినవిన్ని అయిన స్టాండర్డు బట్టలు, వీనిని మిల్లులు స్వాతంత్రముగా అమ్మిన యెడల, కొనిఅమ్ముటకు మదరాసు మిల్ మేడ్ స్టాండర్డ్సు క్లాత్ కంట్రోల్ వుత్తరువు క్రింద లైసెంసు పొందిన వారికి మాత్రము అనుమతి యివ్వబడును.

నూలువర్తకం లైసెన్సు రద్దు

మదరాసు, ఏప్రిల్ 4:

నియమవిరుద్ధంగా వ్యాపారం చేసినందువలన దినవ వ్యాపారస్థులు మిల్లులకు కంట్రోలు ఆర్డరు ప్రకారం యిచ్చిన లైసెన్సు రద్దుచేసినట్లు కమిషనరుగారు ప్రకటించుచున్నారు:—

ఎస్. రామస్వామి మదయ్యర్ (ఈరోడు), ఎస్. ఆర్. రామలింగం (ఈరోడు), ఎస్. కె. రామలింగ చెట్టియారు (కుంభకోణం), పాలనేను కాసింబాదా (మదరాసు), కాశీనాథ, కోయంబత్తూరు), ఆడమ్ హాజీరు పేరు అహమ్మదు ఇజాసు (మదరాసు), కె. ఎస్. కృష్ణయ్యరు (మధుర), కె. ఆర్. వి. వరదరాజయ్యరు (మధుర), కె. జి. రామకృష్ణయ్యరు (మధుర).

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివారు స్వల్పముగావిందురు చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునసవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానముచేకుండ మానును చీముకారులకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈఔషధముచే చేసకువేలు చెవిటివారు బాగుగ విన గల్గుచున్నారు దర రు 10 పోస్టేజి వేరు

ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, బైనాలబాదురోడ్డు, మద్రాసు.

సౌత్ ఇండియా

కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లి॥

పో బా. నెం. 182, మదరాసు.

ప్రెసిడెంట్—శ్రీ పి. ఎన్. కుమారస్వామిరాజు.

కో-ఆపరేటివు పాలిసీలవలన ప్రయోజనములు.

మీరు కొద్ది ప్రీమియము చెల్లించుచున్న యెడల, తృప్తికరమైన క్షేమ రక్షణ, మంచి సేవ, నిస్సందేహమైన హామీ చేకూరగలవు

పాలిసీలు రు 100/- మొదలు రు 10,000/-ల వరకు యివ్వబడును కావున అవి దీనలను, మధ్యతరగువారికి గూడ అందుబాటులో నున్నవి

వలయువారికి సంతోషపూర్వకముగ వివరములు తెలుపబడును.

ప్యాసింగ్ షో

సిగరెట్లు మంచి టానిక్కు. అవి అలసిన నరాలను త్వరలో ఉపశమింపజేసి, హాయిని గల్గించి, ఆరోగ్యాన్ని వృద్ధిచేయును. ప్యాసింగ్‌షోవల్ల మీరు యెక్కువ ఆనందం అనుభవించగలరు.

10 సిగరెట్లు 2¼ అణాలు.

నాణ్యమైన అకు, అధునాతనమైన యంత్రాలు, పదునుచేయుటకు నిపుణులైన పనివారు, ఆరోగ్యశాస్త్రాను గుణ్యముగా తయారింపు. యివన్ని కలిసి ప్యాసింగ్ షో వాడువారికి ఆరోగ్యము, ఆనందము చేకూర్చును.

PSC/79

పునర్యౌవనం పొందేదెట్లా?



రెజువైన్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును. దానిని సేవించు నన్నాళ్లు నిగ్రహం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజుననే ప్రత్యక్షం కనిపిస్తుంది. రెండు బొమ్మలున్నవి. ఒకటి లోపలికి పుచ్చుకునేది. రెండవది పైపూతకు. దానిని సేవించు పూర్తి కాలానికి రెజువైన్ అని చెప్పబడును. ఈ రెండుమందుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు కేవలం సేవించినంతో యౌవ్వన సౌఖ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు. 1(2-56)

పూర్తిమోతాదు రు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం. నిగ్రహశక్తిగలవారికి మాత్రమే బొమ్మగుడుపబడును.

అడ్రసు:-AKSIRI DAWA KHANA, Kalan Mahal (A.P.M.) P. B. 41, DELHI.

స్టాకిస్టులు: అప్పాఅండ్ కో., బైనాలబాదు, మద్రాసు.

సింహళానికి పప్పూ ఎగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 ఇండియానుండి 6000 టన్నుల కొయ్యధాన్యాలను పప్పును సింహళానికి కొనుటకు ఇండియా ప్రభుత్వవారు రంగీకరింపుచున్నారు. నెలకు 2000 టన్నుల పప్పును సింహళానికి యిప్పుడు ఎగుమతికి అంగీకరించి యుండిరి. ఇదికాక 6000 టన్నుల కొయ్యధాన్యాలు కొనుచుండును, 60.0 టన్నుల పప్పును తగ్గించుచుండెడి అందు కంగీకరిస్తామును, ఇండియా ప్రభుత్వంవారు సూచించిరి. స్వ. వి.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

8 వ తేదీ శనివారం న్యూయార్కు ప్రత్తిమార్కెటుకు సెలవు. శుక్రవారం నుంచి సోమవారంవరకు అట్లాంటిక్ దేశాలలోని మార్కెటు లన్నిటికీ సెలవు అందుచేత ఆరోజులలో వ్యాపారం జరుగదు.

మదరాసు రేడియో

14-4-1944 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-30 యం. యస్. రాజం, యం.యస. మరకతం మ॥ 1 రేడియో మహిళామండలి (తెలుగు) 1-40, 3 రికార్డులు మ॥ 2-10 వి. రజనీకాంతరావు, బాలా త్రిపురసుందరి. సా॥ 5-30 వి. రాజారావు (వీణ) 6-40 జంత్ర సమ్మేళనం. 7-10 కే. బలరామయ్య (మురళి) 7-45 అధునాతనరచన (నవల) తెలుగుప్రసంగం, 8-0 వి. రాజారావు (వీణ) 8-45 ఆర్. రాజగోపాలన్ రా॥ 10-0 జి. పద్మనాభన్ (మురళి.)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-40 రసతరంగిణి (తెలుగు) 7 కే. బలరామయ్య (మురళి) 7-10; గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 8-30 రికార్డులు.

15-4-1944 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; టి. కుప్పురావు (క్లారియనెట్) మ॥ 1-40; 3 రికార్డులు. 2-10 వేణుగోపాలరెడ్డి 2-30; వి. సి. రామచంద్రన్. సా॥ 5-30; మీనాక్షిరావు కృష్ణ, 7-0 వి. సి. రామచంద్రన్ 7-45 చిత్తూరు సుబ్రహ్మణ్యాదిళ్ళ రా॥ 10-0 మీనాక్షి రామకృష్ణ.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 7-0 యుద్ధగతి (తెలుగుప్రసంగం) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా 9-30 వి. సుబ్రహ్మణ్య అయ్యరు (వీణ.)

GRIPE-COL

గ్రైపుకాల్

బిడ్డలకు వచ్చు కడుపునొప్పి, మలబద్ధకము, అజీర్తి, కడుపుబ్బరము, వాంతులు మొదలైన వ్యాధులను నివారణచేయును. ఆరోగ్యమైన బిడ్డలకు యిచ్చిన, పైవ్యాధులను రానివ్వకాపాడును.

THE EASTERN DRUG CO., Masulipatam.

మీకు కడుపునొప్పి ఉన్నదా?

మీ లక్షణాలు అజీర్ణము, గుండెమంట, జఠరము, వాయువు, లేక ఆమ్లములను సూచించు చున్నవా-మీరు యిప్పుడు అసలు మూలాన్నే కదల్చండి. కడుపుకు సంబంధించిన వ్యాధులలో చాలాభాగం అధిక ఆమ్లము కూడినందు వల్ల నేకలుగుతవి. వాటినిఅంతమొందించుటకు సరియైన పాళ్లతో "బైసురేటెడ్" మగ్నీషియా "Bisurated" Magnesia అతి జాగ్రత్తగా తయారుచేయబడినది. ఒక చెంచాడు కొద్దినీళ్లలో వేసుకుని పుచ్చుకొనుడు లేదా 4, 5 బిళ్లలు వేసుకొనుడు. అప్పటికే అధికమైన ఆమ్లాన్ని సమపరచి కడుపులో మంటను నయముచేయును.

BISMAG

REGD TRADE MARK

"బైసురేటెడ్" మగ్నీషియా (క్షణంగా" విస్తారగ")

దానిని అంతమొందించును!

ప్రస్తుతం మార్కులు "బిస్మాగ్" గురుతుకు బదులు యుద్ధకాలపు స్థానంలో అమ్మబడుచున్నది. మీరు కొనే ప్రతి సీసాపైన "బిస్మాగ్" పేరు విదేయపరుచుచున్నది లేనిది గమనించుడు. No. 8.

వెలలు: చిన్నసైజుపరు. 1-4-0, పెద్దసైజుకు రు. 2-4-0 కంటె కొద్దు వెచ్చించవద్దు.

బిస్మాగ్ లిమిటెడ్,

బ్రేడ్ రోడ్డు, లండన్, ఎన్. 16.

జర్మను యూ-బోట్ల సమూహాల ప్రత్యక్షం

కర్నల్ నాక్స్ టోహా

లండను, ఏప్రిలు 6:

ఉత్తరఅట్లాంటిక్‌లో త్వరలో జర్మన్ యూ-బోట్ల సమూహాలు దెబ్బతీయనున్నవని నేడు అమెరికా నౌకామంత్రి కర్నల్ నాక్స్, చెప్పుడా నౌకాశ్రయ వార్షిక సమావేశంలో ప్రసంగవశంగా ప్రకటించెను.

చెప్పుడాలో 3 కోట్ల 40 లక్షల డాలర్లు వ్యయంచేసి నౌకాశ్రయాలు నిర్మించారు.

జర్మను సబ్‌మెరైనులను గురించి కర్నల్ నాక్స్ ఆ ప్రసంగంలోనే ఇట్లనెను: "సబ్‌మెరైన్ నిర్మాణం జర్మనీలో తగ్గనేలేదు. వాండ్లు ఎన్నెన్ని యూ-బోట్లను సిద్ధాచేసి, జలప్రవేశం చేయిస్తూవుండేదీ మాకు బాగా తెలుసును"

హాంబర్గుపై దాడి

లండను, ఏప్రిలు 7:

విమానమంత్రిశాఖ ప్రకటన యిట్లు దెలుపుచున్నది.

నిన్నరాత్రి బ్రిటిషు బాంబర్లు హాంబర్గు, రూరు రైనులాండులమీద దాడిసలిపి శత్రులక్ష్యాలను బాంబుచేసెను. ఒక మిత్రవిమానం తిరిగి రాలేదు. రాయిటరు

జర్మను కాన్వాయిమీద దెబ్బ

లండను, ఏప్రిలు 7:

నార్వేకోస్తాను అవతలగా యీవారాళ మధ్యాహ్నం బ్రిటిషు విమానాలు ఒక జర్మను నావల ముఠామీద దెబ్బతీసెను. తత్ఫలితంగా ఒక పెద్ద శత్రువర్తకనావకు టార్పెడోతో దెబ్బతగిలెను. అయితే నౌతీ నావలలో కనీసం రెండు దెబ్బలు తగిలి నిప్పంటుకొని యుండెను. మిత్రవిమానాల మీద శత్రుశతఘ్నులు ప్రేల్చబడెను కాని నష్ట మేమీ కలుగలేదు.

జర్మనీకి విమానబలం తగ్గినది

మధ్యధరా విమానదళప్రధాన సేనాని అభిప్రాయం

లండన్, ఏప్రిలు 6:—

ఇటలీలో మిత్రకార్యాలయమునకు చెందిన రాయిటరు విలేకరి యిట్లు దెలుపుచున్నాడు మధ్యధరా విమానదళ ప్రధాన సేనాని ఈకర్ గారు యీ క్రింది అభిప్రాయం ప్రకటించి:—

"జర్మనీ యింతటికష్టస్థితిలో యింతకు పూర్వం ఎన్నడూ ఉండలేదు. శత్రువు బహుశా తన విమానబలమును పదిలపరుచుకొని యుండవచ్చును. తన విమానబలం లేక పోవుటయే తూర్పురంగంలో శత్రువుకు యిటీవల కలిగిన కష్టస్థితికి ముఖ్య కారణము. అతనికి విమానబలం తగ్గినందువనే అన్ని యుద్ధరంగాలలో కొద్ది విమానాల సహాయమే అతనికియుంటున్నది. శత్రువుయొక్క విమానబలా ధిక్యతను తగ్గించవలెను ముఖ్యోద్దేశ్యము మిత్రదేశాలు సాధించినందుకు నేను ఆనందభరితుడ నగుచున్నాను. శత్రువు పప్పులు మార్గాలను ఛేదించి తూర్పురంగమున శత్రువుతో పోరాడుచున్న రష్యనులకు మనం చేయూత నొసగగల స్థితిలో నున్నాము." రాయిటరు.

జీరో రాజీనామా

ఫ్రెం. వి. సంఘంలో మళ్లీ పేచీ వచ్చింది

ఆల్జీర్సు, ఏప్రిలు 7:

జనరలు డీగాలును సర్వసైన్యాధిపతిగా ఫ్రెంచి విమోచన సంఘం పేర్కొనేసరికి జనరల్ జీరో రాజీనామా దాఖలు చేసిరి.

రాజీనామాను విమోచనసంఘం అంగీకరించలేదు. ఫ్రెంచి సైన్యముల ఇన్‌స్పెక్టరు జనరల్‌గా జనరల్ జీరోను విమోచనసంఘం నియమించింది.

సైన్యాధిపతి పదవికి ఈ పదవి తక్కువగనక అది తనకు అంగీకారం కాదని జనరల్ జీరో తెలియజేసెను.

ఇరాక్‌లో రషీదాలీపై కేసు

బాగ్దాద్, ఏప్రిల్ 7:

1941 లో ఇరాక్‌లో తిరుగుబాటు లేవదీసిన రషీదాలీ మరి 19 గురిపై కేసు పెట్టి న్యాయస్థానంలో వారిని విచారిస్తారని తెలుస్తున్నది. ఇంతవరకు వారందరినీ నిర్బంధంలో వుంచినారు.

ఈరాన్‌లో నూత్న మంత్రివర్గం

టేహరాన్, ఏప్రిల్ 7:

ఈరాన్ (పర్షియా)లో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. మహమ్మద్ ప్రధాని, విదేశాంగమంత్రి.

అమెరికా సేన

యుద్ధకార్యాలయ ప్రకటన

వాషింగ్‌టన్, ఏప్రిల్ 6:

అమెరికాలో నేడు అరకున్న సైన్యం మొత్తం సైనికుల సంఖ్య 7,700,000 అయిందని యుద్ధ వర్తమాన కార్యాలయం ప్రకటించింది.

ఆ సంఖ్య యుద్ధాంతంవరకు శాశ్వతంగా వుండేటందుకు, నెలకు 75,000 మంది మొదలు 1 లక్ష వరకు సైనికుల వంతున 1944 వ సంవత్సరంలో ఇకపైన రిక్రూటింగ్ కావలెను.

నౌకాశాఖలో జులై ఒకటవ తేదీకి 3,500,000 మంది నావికులు వుంటారని యుద్ధకార్యాలయం ప్రకటించింది.

కియంగ్సైపై విమానయుద్ధం

9 జపాను విమానాల నష్టం

చుంకింగు, ఏప్రిల్ 7:

కియంగ్సి రాష్ట్రమునందు నానింగు విమానాశ్రయం పైకిజపాను ఫైటరు బాంబరువిమానాలు 82 దాడి వచ్చినపుడు అమెరికను 14 వ విమానదళం విమానాలు ఎగురు పోయి 9 జపాను విమానాలను పడగొట్టినవి. ఒక అమెరికావిమానం జపాను విమానంతో ఢీకొని పడిపోయింది.

టిమూరుపై దాడి

పేరొక జపానుకౌక మునుగుట

పసిఫికు, ఏప్రిలు 8:

శుక్రవారం టైమూరు నుండి న్యూ బ్రిటనువరకు జరిగిన విమానదాడులందు జపానువారి చమురునౌక ముంచివేయబడెను. యింకొక సామాన్యనౌక మండుచు పారిపోయెనని జనరలు మకార్థరుగారి ప్రకటన తెల్పుచున్నది.

ఎట్టిమేరను ప్రాంతాలందు మరి 8 తీపు నౌకలు ముంచబడినవి. ఒక మిత్రవిమానం తిరిగి రాలేదు.

లోకోద్ధరణ

అమెరికా ముందు చూపు

న్యూయార్కు, ఏప్రిలు 7:

యూరప్, ఆసియా ఖండములలో నుండి వచ్చిన విద్యార్థులకు 4000 మందికి టెక్నికల్ (పారిశ్రామిక సాంకేతిక) శిక్షణను ఇవ్వడానికి అమెరికా ప్రభుత్వం నిశ్చయించింది.

విదేశాలలో టెక్నికల్ సర్వీస్ చేయగలందులకై 6000 మొదలు 10,000 మంది వరకు అమెరికనులకు శిక్షణ ఇవ్వడానికి కూడా తీర్మానం జరిగింది. విదేశాలలో యుద్ధంవల్ల నాశనమైన పరిశ్రమలను పునరుద్ధరించే సమయంలో శిక్షణపొందిన యీ అమెరికనుల సర్వీసు అవసరం వుంటుంది.

పోలీసు నేరస్తులకు శిక్ష

అలహాబాదు, ఏప్రిలు 7:

రగురు స్పెషలు కనిస్టేబులు (ఆయుధదళంవారు) ఒక దుకాణదారుని వద్ద లంచం తీసుకొన ప్రయత్నించి, విఫలులై చెప్పదెబ్బలు తిన్నారు. ఆ పగతో వారు దులూరు అను ఆ దుకాణదారుని యింట్లో జొరబడి ఆతని దూరంగా తీసుకపోయి ఒక టెలిగ్రాపు స్తంభంవద్దగల తుపాకితో కాల్చి చంపి, అతని భార్యను చేరువ తోటలో కాల్చి చంపి ఆతను టెలిగ్రాపు తీగ కోస్తువుండగ చంపితిమనియు, 30 మంది తిమను వెంబడించగా వారిపై తుపాకులు ప్రేల్చితిమనియు రిపోర్టుచేసిరి. వారిపై గల కేసు అపీలులో అదివరకు హైకోర్టు న్యాయమూర్తులు యిరువురు విచారించి నేరం నిర్ణయించడం విషయంలో భిన్నాభిప్రాయ లుండుటచే, హామిల్టను అను జడ్జికి పంపిరి. హామిల్టను గారు వారు నేరం చేసినట్లే అంగీకరించి, 302 సెక్షను ప్రకారం ఆ ఐదుగురు కనిస్టేబులుకి యీ జీవ శిక్ష విధించిరి.

పంజాబు ప్రధాని

లాహోరు, ఏప్రిల్ 7:

పంజాబు ప్రధాని మలికుహిజరుపాయ తుఖానను టివానా గారి ఆత్మీయుడగు సయ్యదు అంజదు అలిగారు ఢిల్లీకిపోయి పంజాబు మంత్రివర్గపు చిక్కులగూర్చి జిన్నాకు తెలుపుకొనదలచిరట. ప్రధాని కొయలిమను మంత్రివర్గమునకు ముస్లిము లీగు అసెంబ్లీ పార్టీ లీగు పార్లమెంటరీ బోర్డు అధికారంలో నుండుటకైన అంగీకరించునుగాని, ముస్లిములీగు మంత్రివర్గం అన్న పేరుకి ఒప్పుకోరని తెలియుచున్నది.

స్త్రీల హక్కులు

మహిళాసభలో సెటల్వాడ్ ఉపన్యాసము

బొంబాయి, ఏప్రిల్ 8:

న్యాయశాస్త్రకోవిదా స్త్రీలకుగల హక్కులను గూర్చి బొంబాయి మాజీ అడ్వొకేటు జనరలగు ఆర్. యస్. సి. సెటల్‌వాడుగారు అ. భా. మహిళాసభలో నుపన్యసించుచు చట్టములు యిప్పటికంటె ఉదారముగా నుండవలెనని స్త్రీలు కోరుచున్న కోర్కె దేశమునందలి నూతన భావముల ఫలితమేనని చెప్పిరి. స్త్రీల హక్కులను వారసత్వము, ఆస్తి, వివాహము, వివాహ విచ్ఛేదము అను నాల్గు శీర్షికలుగా విభజించి ఒక్కొక్క దాని విషయమై వివరించిరి.

ప్రాచీన హిందూసంఘము ఆస్తిని విచ్ఛిన్నముచేయుటకు అయిష్టముగా నుండుటచే స్త్రీలకు వారసత్వహక్కులు నిరాకరింపబడనదనియు, ఇటీవల హిందూధర్మశాస్త్రము క్రమముగా మారుచుండుటచే స్త్రీలకు వారసత్వహక్కు లంగీకరింపబడుచుండెననియు వారు చెప్పిరి. ఇప్పుడు భారతశాసనసభ యెదుటనున్న బిల్లు తండ్రి ఆస్తిలో కుమార్తెకు భాగ మొసంగునదిగా నుండెను. ఇందువలన హిందూ కుమార్తె పార్సీ, క్రైస్తవకుమార్తెలతో సమానమగును. ఇది అభివృద్ధిదాయకము. తమసంక్రమించు ఆస్తిని స్త్రీలుయిష్టమువచ్చినట్లు ఉపయోగించుకొను హక్కుండవలెను అని చెప్పిరి.

వివాహము విషయమై ప్రస్తావించుచు బాసుగా సభివృద్ధియైన సంఘములో ఏకపత్నీవ్రతము అవ్యవసర మనియు, ఒకభార్యగలవానిని స్త్రీలు వివాహమాడరాదనియు, ఇప్పుడు కేంద్రశాసనసభయెదుటనున్న బిల్లు ఏకపత్నీవ్రతముపై నాధారపడి యున్నదనియు చెప్పిరి.

వివాహవిచ్ఛేదము విషయమై ప్రస్తావించుచు, భార్యాభర్తలుగానుండ నిష్టములేనివారిని బలవంతపరుపరా దనియు, సివిల్ వివాహచట్టము వివాహ విచ్ఛేద హక్కు నొసంగుచుండెననియు, తగిన మార్పులతో ఈ హక్కును హిందూ ధర్మశాస్త్రములో ప్రవేశపెట్టదగు ననియు చెప్పిరి.

స్త్రీల హక్కులవిషయమై స్త్రీలే ఎక్కువగా ఆంకోళన చేయవలెననియు, మహిళాసభ ఈ ఉద్యమమునకు మార్గదర్శకముగా నున్నదనియు సెటల్‌వాడుగారు చెప్పిరి.

తీర్మానములు

బొంబాయి, ఏప్రిలు 8:

అ. భా. మహిళాసభ నేటి ఉదయము తిరిగి శ్రీమతి కమలాదేవిగారి యధ్యక్షతను సమావేశ మయ్యెను మధ్యాహ్నమునకు పూర్వము వివిధ ఉపసంఘ నివేదికలు విచారింపబడెను.

శ్రీమతి కస్తూరీబాయ్ గాంధి, ఆర్. ఎస్. పండిట్, బీగమ్ అజద్, రామానంద ఛటర్జీ, సుహాదేవదేశాయి, వి. ఎమ్, జ్యోషీ, శ్రీమతి శ్యామలాబాయ్ బెల్గాంకర్ గారల మరణమునకు సభవారు సంతాపము వెలిబుచ్చిరి.

బరోడా సంస్థానములో అమలునందున్న ఏకపత్నీ చట్టమునకు బరోడా మహారాజు విరుద్ధముగా ప్రవర్తించినందులకు నిరసన తెల్పు తీర్మానమును శ్రీమతి వెనుటయి లిల్లీ సతి ప్రతిపాదించెను. మహారాజుచర్య భారతదేశమునందలి సాంఘిక వ్యవస్థకు వేరుపుగునని తీర్మానము తెలిపెను. తప్పును సీతాదేవిపై గూడ బెట్టు సవరణ ప్రతిపాదింపబడెనుగాని అది నిరాకరింపబడెను.

రాణీ లక్ష్మీబాయ్, రాజా ఎడ్లీగారు ఉత్తేజకరముగ ఉపన్యాస మొసంగుచు ఏకపత్నీ శాసనమును ఉల్లంఘించినందులకు సంస్థానములో చాలమంది శిక్షలను భరించుచున్నారనియు, సంస్థానాధిపతికి శిక్ష విధింపకుండుట న్యాయము కాదనియు చెప్పెను.

తీర్మాన మామోదింపబడెను.

పంజాబు ఎసెంబ్లీలో ప్రతిపాదింపబడిన మేరియటుబిల్లును సమర్థించు తీర్మానమును పంజాబు ప్రతినిధియగు బీగమ్ఖుడేజా ప్రతిపాదించెను. కుమారునికిని కుమార్తెకును సమానవారసత్వ హక్కుల నొసంగు సిద్ధాంతము బిల్లులో నిమిడియుండుటచే హిందువులు మహమ్మదీయులు బిల్లును ఆమోదించిరి. తీర్మానము ఏకగ్రీవముగా నామోదింపబడెను.

విద్యావిధానములో అన్నిదశలయందును సాంఘికశాస్త్రముల పఠనమును ప్రవేశపెట్టవలెననియు, ఒక సంవత్సరము విద్యార్థులు తప్పనిసరిగా సాంఘిక కార్యక్రమములో పాల్గొన్నగాని పట్టములను, డిప్లొమాలను, యోగ్యతాపత్రములను యివ్వరాదని కోరు తీర్మానమును తరువాత సభవారామోదించిరి.

భారతదేశములో వైద్యసహాయమునకు యేర్పాటు తగినంతగా లేకపోవుటచేత నిర్బంధ భీమా పద్ధతిద్వారా దేశమునందలి ప్రతిపౌరునికి వైద్యసహాయము సమకూర్పవలె నని మరియొక తీర్మానము కోరెను.

బాలభవిష్యత్తుకు, ముఖ్యముగా అందలి స్త్రీలశాఖను ప్రోత్సాహ పరుపవలెనని మరియొక తీర్మానము కోరెను.

బెంగాలుక్షామమువల్ల యిబ్బంది పడుచున్న పిల్లలకు మహిళాసభ బెంగాలు శాఖలు చేసిన సహాయమును సభవారు ప్రశంసించిరి. ఈసందర్భమున విజయలక్ష్మి పండిట్ సతి, ఊర్మిళా మెహతాగారలు చేసిన సహాయమునకు సభవారు కృతజ్ఞత తెలిపిరి. అ. ప్రే.

రివెన్యూబోర్డు మార్పులు

రివెన్యూబోర్డు ప్రధాన సభ్యులుగను లాండు రివెన్యూ కమిషనరుగను ఇం. యం. గాను ఐ. సి. యస్. గారు, పింగళగౌడాను యస్. యస్. స్టీవర్టుగారి స్థానే నియమింపబడిరి.

ఎ. బి. బ్రౌనుగారు 2 వ సభ్యులుగను, పాక్‌టుబ్రౌనుగారు 3 వ సభ్యులుగను, సి. హెచ్. మాస్టరుమనుగారు 4 వ సభ్యులుగను (మోటారు ట్రాన్సపోర్టు) మార్చబడిరి.

ఎ. ఆర్. సి. జస్టులేకు ఐ. సి. ఎస్. గారు బోర్డు 5 వ సభ్యులుగను లాండు రివెన్యూ ఇరిగేషను కమిషనరుగను నియమింపబడిరి.

ఆర్. ఎం. సుందరం ఐ. సి. ఎస్. గారు డెవలపుమెంటు అడిషనలు సెక్రటరీగా నియమింపబడిరి.

కె. ఎం. ఉనితనుగారు ఐ. సి. యస్. సెలవుమీద రాగానే లోకలుబోర్డుల ఇన్‌స్పెక్టరుగ నియమింపబడిరి.

ఎ. జె. అజరయ్యగారు జిల్లా రిజిస్ట్రారు మార్చి 15 నుండి 45 రోజులు సెలవొసంగబడి, తరువాత ప. గోదావరి, కృష్ణాజిల్లా రిజిస్ట్రారుగ నియమింపబడిరి.

డిస్ట్రిక్టరు మహబూబు ఖానుగారు ఏప్రిలు 10 నుండి 2 నెలలు సెలవొసంగబడిరి.

రా. సా. కె. కృష్ణమనుగారు, తెలుగు ప్రాంతాల కనుర్వఖ టాక్సెసు డిస్ట్రికమిషనరుగ ఉన్నత్తముగారి స్థానే నియమింపబడిరి.

రా. నా. సి. రాఘవనుగారు ఉత్తరదేవిజను ఎక్సైజు డిస్ట్రికమిషనరుగ హెచ్. సి. గానమనుగారి స్థానే నియమింపబడిరి.

జి. కొండయ్యగారు చిత్తూరుజిల్లా కలక్టరువద్ద పేస్కారులు అసిస్టెంటుగ నియమింపబడిరి. ఎస్. రాజారావునాయుడుగారు చిత్తూరు టి. డి. సిగా మార్చబడిరి.

జోసెఫ్ ఫ్రాంకోగారు ప్రెసిడెన్సీ కాలేజి ప్రఫెసరు సైదాపేట టీచరుకాలేజి ప్రిన్సిపాలుగా నియమింపబడిరి.

ఐ. హెచ్. ఉస్మానిగారు ఐ. సి. ఎస్. అసిస్టెంటు కలక్టరు సెలవుమీద రాగానే చంద్రగిరిడివిజనుకి నియమింపబడిరి.

ఎం. గోపాలమీనను ఐ. సి. యస్. గారు, గుంటూరునుండి వేలూరు రివెన్యూ డివిజనలు ఆఫీసరుగ మార్చబడిరి.

ఎస్. డబ్ల్యు. రైటు గారు, విశాఖపట్నం జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఏప్రిలు 7 నుండి రెండు నెలలు సెలవొసంగబడిరి.

ఎ. జయరామనాయుడు గారు మదరాసులో 2 వ ప్రెసిడెన్సీ మేజస్ట్రీటుగను, ఆర్. కోటేశ్వరరావుసాయుడుగారు 3 వ మేజస్ట్రీటుగను మార్చబడిరి.

ఖద్దరు ధరలు తగ్గుట

జాతీయవారంసందర్భమున ఏప్రిలు 6 నుండి 13 వరకు తమిళనాడు చరఖాసంఘ వస్త్రాలయము లందు ఖద్దరు అమ్మకము నందు నూటికి 6¼ వంతు ధరలు తగ్గించబడెను రాట్నాలు మున్నగు పరికరాలందు 25% వంతు తగ్గించబడెను.

ఎ. ఆర్. పి. సూచనలు, చికిత్ససంచి

మదరాసు ఎ. ఆర్. పి. వారు ప్రతి యింటికి "గృహస్థులకు ఎ. ఆర్. పి సమాచారము" అను కరపత్రమును, ప్రథమ చికిత్స పటికరాలుగల చిన్నసంచియు యిచ్చియుండిరి. అది యింటిలో బాగా కనబడేటోట వ్రేలాడగట్టి పోకుండా దాచియుంచమని డిఫెన్సు రూల్సు ప్రకారం కంట్రోలరుగారు సూచించుచున్నారు.

భీమా సలహాసంఘం

భీమా సలహాసంఘం సభ యీ నెల 15 వ తేదీన కలకత్తాలో జరుగును.

ఉర్దూవే భారత దేశభాష

కరాచి, ఏప్రిలు 7:

అబ్దుల్ రహీమాను సిద్ధికి గారు, కలకత్తా "మార్నింగు న్యూసు" పత్రికా సంపాదకులు సింధురాష్ట్ర ఉర్దూసభ అధ్యక్షత వహించి యిట్లుపన్యసించిరి: —

ఇండియాకు యెపుడు స్వాతంత్ర్యం వచ్చినా, ఒకటిగానున్నా రెండుగ చీల్చినా, ఉర్దూవే దేశసామాన్యభాషగ నంగీకరించినగాని అభివృద్ధి చెందనేరదు. ఉర్దూ పేరు యిష్టంలేకపోతే హిందూస్థానీ అనండి. పాతికేండ్లక్రిందట గాంధిమహాత్ముడు తిలకు భాషలగూర్చి ఇందూరులో సభచేసి ఉర్దూ జాతీయ భాషగా విద్యాస్థానములందు బోధన అంగీకరించవలెనని చెప్పిరి. కాంగ్రెసు కరాచీ సభయీ తీర్పు నంగీకరించెను. ఏకభాషాసిద్ధాంతంపై ప్రయత్నించినచో హిందు ముస్లిము సఖ్యతకు యెస్సుకో చేయరేది

వసంత కుసుమాకరము

మధుమేహము, రాచపురుగులు, జీర్ణసుఖవ్యాధులు, పక్షవాతము, నరముల బలహీనత, అతిమూత్రము, లెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది.

1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

బియ్యం, పిండి మిల్లు యజమానులకు! యెమెరీ వాడుకదారు లందరికి

"అలిరాక్సు" సింతెటిక్ యెమెరీ

"అలిరాక్సు" సరియైన యెమెరీ

తయారుచేయువారు:—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P.O

ఇది మొదటి తరగతి యిండియన్ ప్రొడక్టు. విదేశములనుండి దిగుమతి చేయబడుచున్న ఉత్తమతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమగునదిగా కొనున్నను, దానితో సమానమయినదగు పరిగణింపబడినది. ఇతర యీ యిబులేవన్ యెమెరీలన్నను మిక్కిలి మేలైనది.

"అలిరాక్సు" ఇండియాగవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది. సదరు డిపార్టుమెంటుకును, ఇండియన్ రైల్వేలకును వైమానికశాఖవారికిని సప్లయి చేయబడుచున్నది. ఇతర వివరములకు:

M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.

P. B. No. 42, : : MADRAS.



కోపగించుకోకు, బిడ్డా. ఎవరో, జమ్మిగారి 'లివర్ క్యూర్' సంగతి తెలియనివాడు అన్నారులే.

జమ్మిగారి లివర్ క్యూర్

శిశువుల లివర్, స్ప్లీన్ వ్యాధులకు అర్హమైనదనునివారిని.

అన్నిచోట్ల అమ్మబడును.

జమిళ వెంకటరమణయ్య అండు సన్స్

సైలాపూరు, మద్రాసు. సబ్ ఆఫీసు:-కుంభకోణం. (యస్. ఐ. రైల్వే.)

బ్రాంచీలు:- బొంబాయి, కలకత్తా, లక్నో, తిరుచినాపల్లి, వెంకటగిరి, విజయనగరం.

కూడికకు, దారుద్యానికి

ఎక్కువ కూరలను పండించి తినండి

మీ యింటికి (పెరడు)దొడ్డివుంటే బజారు ధరలతో నిమిత్తం లేదు



మునుపటికంటె కూరలఖరీదులు రెండురెట్లు వుంటేనేమి, నాలుగురెట్లు వుంటేనేమి? వివేకవంతుడైన గృహస్థుడు ఇబ్బందిపడడు—తన కుటుంబానికి కావలసిన కూరలను తానే పండించుకొంటూ, ప్రతి వొక రూపాయలోనూ 15 అణాలు కూడిక చేసుకొంటాడు: మీకు వుండవలసినవి కొంచెం నేల, కొద్దిగా విత్తనాలు, ప్రియంగావున్న బజారుధరలకు ఇకమీద డబ్బు వృథాచెయ్యరాదనే కృతనిశ్చయమూ, ఈ కూరలలో చాలాభాగం మీ దొడ్డిలో చక్కగా పండును:

వంకాయలు,	మెంతికూర,	పొట్ల,
బెండకాయలు,	తోటకూర,	బంగాళా దుంప,
గుమ్మడి,	టొమాటోలు,	దేశవాళీ దుంపలు,
చిక్కుడు,	ముల్లంగి,	ఉల్లిపాయలు.
బటాణీ,	బీర,	

విత్తనాలు తోటమాలివద్దగాని, విత్తనాల వర్తకునివద్దగాని దొరకును. ఏదయినా చిక్కువుంటే వివరములకై ఈ చిరునామాలకు వ్రాయండి:

ది ప్రొవిన్షియల్ ఆర్గనైజర్, నేషనల్ వార్ ఫ్రంట్, విక్టరీ హౌస్, మౌంటురోడ్, మెడ్రాస్. లేక ది ప్రొవిన్షియల్ ఆర్గనైజర్ నేషనల్ వార్ ఫ్రంట్, మెల్కానా (సార్గ్). లేక

ది డిపార్ట్‌మెంటు ఆఫ్ అగ్రికల్చర్, మెడ్రాస్.

విత్తనాలు నాటిన మూడు నెలల తరువాతి సంగతి యోచించండి. అప్పుడు, ఇంత స్వల్పకాలం క్రిందట మీరు గుప్పెడు విత్తనాలు నాటిన పలితంగా గుత్తులు గుత్తులుగా చక్కని కాయలు కాచిన మొక్కలు వాడలు తీరివుంటాయి, మీరు పడిన స్వల్పశ్రమకు తగిలే పలితం ఇంతంతకాదు. తక్షణమే కార్యాచరణకు పూనుకోండి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T. Madras.